MAHANAGAR DINAPATRIKA

మహానగర్

విజయవాడ | సంపుటి : 10 | సంచిక : 263 | పేజీలు : 8 | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | వెల : 6-00



ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు

- సర్వం సిద్ధమన్న ప్రధాని మోదీ
- ఈ వారాంతంలో ఢిల్లీ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- సర్వం సిద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్
- హాజరుకానున్న రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్
- రాజధానిలో 15,000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత
- భారత్‌కు ఇది నాలుగోసారి అధ్యక్ష బాధ్యత

5




అంతరిక్షం అందరిదీ,.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి

- పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌లో మోదీ వర్చువల్ ప్రసంగం
- అంతర్జాతీయ చట్టాల ఆధారంగా సురక్షిత, శాంతియుత, సుస్థిర అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు
- 'శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది
- ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది

కరవు నుంచి కాపాడేది..

ఇరిగేషన్ ప్రాజెక్టులే



- ఎల్‌నినో ప్రభావం రైతులు, వినియోగదారులపై పడనివ్వొద్దు
- నిత్యావసరాల ధరల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించండి
- డిమాండ్ ఉన్న పంటల సాగుకు ప్రోత్సాహం... రైతులకు రాయితీపై విత్తన భరోసా
- అవసరమైతే కొన్ని పంటలకు కనీస మద్దతు ధర
- ఎల్‌నినో వేళ పంటల బీమా లబ్ధి రైతులకు దక్కేలా చర్యలు

అమరావతి, మహానగర్

కరవు నుంచి రాష్ట్రాన్ని కాపాడేది ఇరిగేషన్ ప్రాజెక్టులేనని, అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన 8వ కలెక్టర్ల సమావేశం తొలిరోజు ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావం రైతులు, వినియోగదారులపై పడకుండా చూడాలని, తాగునీరు, పశుగ్రాసానికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్‌నినో కారణంగా పంటలు నష్టపోతే రైతులకు బీమా ప్రయోజనం అందేలా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు నష్టపోకూడదన్నారు. ఎల్‌నినోతో పంటల దిగుబడులు తగ్గి నిత్యావసరాల ధరలు పెరిగే అవకాశం ఉన్నందున ధరలను అదుపులో ఉంచేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. - మిగతా 2లో

విజయ్ టీవీకే పార్టీకి ఈసీ అధికారిక గుర్తింపు

- ప్రజలకు విజయ్ కృతజ్ఞతలు
- తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు ఎన్నికల సంఘం గుర్తింపు
- తమిళనాడు, పుదుచ్చేరిలో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా గుర్తింపు

5



అబద్ధాలు.. డ్రామాలు.. డైవర్షన్లు

- స్కామ్‌లు బయటపడగానే చంద్రబాబు చేసే రాజకీయమిదే..
- మీడియాతో మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- పరీక్ష రాయకుండానే ఉద్యోగాలిస్తే ప్రశ్నించకూడదా?
- ఉద్యోగాలు భర్తీ చేసేటప్పుడు పారదర్శకంగా ఒక పరీక్ష పెట్టాలి
- వ్యవస్థలో మార్పు రావాలి. డీఎస్సీ స్కామ్‌పై పారదర్శకంగా సీబీఐ విచారణ జరపాలి,



అమరావతి, మహానగర్

'డైవర్షన్..డ్రామాలు..అబద్ధాలు.. ఇదే చంద్రబాబు బతుకు.. అధికారులను బెదిరించి.. భయపెట్టి..ప్రలోభాలకు గురిచేస్తూ తనపై నమోదైన కేసులను కొట్టేయించుకుంటున్నారు. ఇది జగమెరిగిన సత్యం. పైగా తనకు తానుగా క్లీన్ చిట్ ఇచ్చుకునే దౌర్భాగ్య స్థితికి దిగజారిపోయాడు. తమ అవినీతి, అక్రమాలు, స్కామ్‌లు బయటపడిన ప్రతీసారి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ పచ్చి అబద్ధాలు చెబుతూ డ్రామాలు ఆడడం చంద్రబాబుకే చెల్లింది' అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కుంభకోణాలు చేస్తూ.. పరీక్షలు రాయకుండా ఉద్యోగాలిస్తుండటంపై - మిగతా 2లో

ఏపీ రైల్వే కనెక్టివిటీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్



- అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు
- దక్షిణాదిలో భారీ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా ఊపింది
- ఈ ప్రాజెక్టు ద్వారా ఏపీ , తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు మేలు కలుగజేస్తుంది
- రూ.10 వేల 21 కోట్ల అంచనా వ్యయంతో పట్టాలెక్కనుంది

అమరావతి, మహానగర్

రైళ్ల రద్దీకి ఇక చెక్. సరుకు రవాణాలో సరికొత్త వేగం. 2030 నాటికి దక్షిణాది రైల్వే నెట్‌వర్క్ సరికొత్త హంగులతో దర్శనమివ్వబోతోంది. దక్షిణ భారతదేశ రవాణా రంగానికి సరికొత్త జవసత్వాలు అందిస్తూ, దశాబ్దాల రైళ్ల రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం మెగా ప్లాన్ సిద్ధం చేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో రూ.10,021 కోట్ల భారీ అంచనా వ్యయంతో 5 మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా నాలుగు దక్షిణాది రాష్ట్రాల మీదుగా 540 కిలోమీటర్ల మేర సాగే ఈ రైల్వే విస్తరణ, అటు ప్రయాణికులకు ఇటు సరకు రవాణాకు పెను మార్పులు తీసుకురాబోతోంది. తిరుమల శ్రీవారి భక్తులకు కనెక్టివిటీ కష్టాలు తీరనున్నాయి. - మిగతా 2లో

బంగాళాఖాతంలో అల్పపీడనం

- అనకాపల్లి జిల్లాలో దంచికొట్టిన వాన
- మత్స్యకారులకు హెచ్చరిక
- ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం
- దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు వెల్లడి

2



ఎఫ్‌టీపీసీ ఇండియా ఆధ్వర్యంలో మూడు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు

- రూ.2 వేల కోట్ల పెట్టుబడుల ప్రణాళికతో భారీ విస్తరణ
- వినోద రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం
- కొత్త ప్రతిభకు ప్రపంచస్థాయి వేదిక కల్పించనున్న ఎఫ్‌టీపీసీ ఇండియా
- ఇండీఫ్లిక్స్, లస్టారా, యూనీఎంట్ లోగోల ఆవిష్కరణ

హైదరాబాద్, మహానగర్

డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో వేగంగా పెరుగుతున్న అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ఎఫ్‌టీపీసీ ఇండియా కీలక ముందడుగు వేసింది. సినిమా, టెలివిజన్ రంగాల అభివృద్ధే లక్ష్యంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక వర్క్‌షాప్‌లు, ఫిల్మ్ ఎక్స్ఛేంజ్ ఈవెంట్లు, అవార్డు కార్యక్రమాలను నిర్వహిస్తూ తనదైన ముద్రతో ముందుకు సాగుతున్న ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరో కీలక అడుగు వేసింది. సంస్థ ఆధ్వర్యంలో మూడు కొత్త ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇండీఫ్లిక్స్, లస్టారా, యూనీఎంట్ పేర్లతో అందుబాటులోకి రానున్న ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల లోగోలను గురువారం హైదరాబాద్‌లోని కంట్రీ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా ఆవిష్కరించారు. భారతీయ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న డిజిటల్ మార్పులకు అనుగుణంగా ఈ ప్లాట్‌ఫామ్‌లను అభివృద్ధి చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కంటెంట్ సృష్టి నుంచి పంపిణీ వరకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, దేశీయంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ ప్రేక్షకులను చేరుకునేలా వ్యూహాలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి నోయిడా ఫిల్మ్ సిటీ ఎండీ డాక్టర్ సందీప్ మార్వా, లండన్ వరల్డ్ బుక్ రికార్డ్ చైర్మన్ డాక్టర్ జితేంద్ర మతలానీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని, కొత్త తరం ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా వినూత్న కంటెంట్‌ను అందించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. మూడు కొత్త ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రారంభం ఆ రంగంలో గేమ్‌చేంజర్‌గా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎఫ్‌టీపీసీ ఇండియా ప్రెసిడెంట్ చైతన్య జంగా, జనరల్ సెక్రటరీ వీస్ విజయ్ వర్మ



పాకలపాటి మాట్లాడుతూ సంస్థ విస్తరణలో భాగంగా సుమారు రూ.2 వేల కోట్లతో వివిధ ప్రణాళికలను అమలు చేయనున్నట్లు తెలిపారు.
ప్రముఖ ఓటీటీ సంస్థల సరసన నిలిచేలా భారీ ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అలాగే ఒక లక్ష మంది నటీనటులు, సాంకేతిక నిపుణులకు తమ ఓటీటీ
ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రకటించారు. ఓటీటీ, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, టెక్నాలజీ రంగాలను సమన్వయం చేస్తూ సమగ్ర డిజిటల్ ఎకోసిస్టమ్‌ను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ ప్రణాళికల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కంటెంట్ క్రియేటర్లు, నటీనటులు, రచయితలు, సాంకేతిక నిపుణులు, డిజిటల్ మీడియా నిపుణులు, పోస్ట్ ప్రొడక్షన్ రంగానికి చెందిన వారికి కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.
ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఇప్పటికే ఉన్న ప్రతిభతో పాటు కొత్త ట్యాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎఫ్‌టీపీసీ ప్రతినిధులు తెలిపారు. చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులకు కూడా డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో అవకాశాలు కల్పించడంపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన నటీనటులు, దర్శకులు, రచయితలు, సంగీత దర్శకులు, టెక్నీషియన్లు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ ప్లాట్‌ఫామ్‌లు వేదికగా నిలవాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. నాణ్యమైన, విభిన్నమైన కంటెంట్‌ను ప్రోత్సహించడం ద్వారా కొత్త తరం కంటెంట్ క్రియేటర్లకు అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో టెక్నాలజీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌ను మరింత విస్తృతంగా కొనసాగించాలని నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, నిపుణుల మధ్య సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, కొత్త సాంకేతిక పరిష్కారాల వినియోగంపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఓక్లెట్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం కీలక అడుగుగా భావిస్తున్నారు. డిజిటల్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను వినియోగించి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఈ భాగస్వామ్యం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఓక్లెట్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఎండీ కోడే శ్రీచైతన్య మాట్లాడుతూ, ఎఫ్‌టీపీసీ ఇండియాతో భాగస్వామ్యం తమ సంస్థకు కీలక అవకాశమని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు నాణ్యమైన వినోదాన్ని అందించే దిశగా పనిచేస్తామని తెలిపారు. భారతీయ కంటెంట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో, దేశీయ ప్రతిభను అంతర్జాతీయ ప్రేక్షకులకు చేరువ చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్‌లు దోహదపడతాయని డిజిటల్ మీడియా హెడ్, ఎం. ఈశ్వర్
పేర్కొన్నారు. సాంకేతికత, కంటెంట్, వినోదాన్ని సమన్వయం చేస్తూ వినియోగదారులకు మెరుగైన అనుభూతిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు. సంస్థ కార్యకలాపాల విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌ను టెక్నాలజీ, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలకు ప్రధాన కేంద్రంగా భావిస్తూ ఇక్కడి నుంచి కార్యకలాపాలను మరింత విస్తరించాలని సంస్థ భావిస్తున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీపీసీ బోర్డు డైరెక్టర్లు సయ్యద్ గౌస్, ప్రియాంక సూర్యవంశీతో పాటు ప్రముఖ బాలీవుడ్ నటి పాయల్ ముఖర్జీ పాల్గొన్నారు. కొత్త ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రారంభం, టెక్నాలజీ సంస్థలతో భాగస్వామ్యం, భారీ పెట్టుబడి ప్రణాళికలు ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో కొత్త అవకాశాలకు నాంది పలుకుతాయని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. డిజిటల్ వినోద రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కంటెంట్, టెక్నాలజీ, ప్రతిభాభివృద్ధి, ఉపాధి కల్పన అనే నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారిస్తూ ఎఫ్‌టీపీసీ ఇండియా రూపొందిస్తున్న ప్రణాళికలు రాబోయే రోజుల్లో సంస్థను ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో కీలక సంస్థగా నిలబెట్టే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసీ అందజేత

విజయవాడ, మహానగర్



ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ)లను జారీ చేస్తున్నారని ఏపీ బీజేపీ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కన్వీనర్ పీయూష్ దేశాయ్ తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో గురువారం మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, బుల్లా విజయ్ కుమార్, శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం చైర్మన్ పోతిన భేసు కంటేశ్వరుడు, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్‌తో కలిసి ఎల్ఓసీని అందజేశారు. గొల్లపాలెం గట్టు ప్రాంతానికి చెందిన ఒడుగు సునీత (39) ఫైబ్రోఅడెనోమా రొమ్ము గడ్డల సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా, రూ.3.68 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. ఈ సందర్భంగా బాధితురాలికి ఎల్ఓసీని అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్ఓసీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కరవు నుంచి కాపాడేది.. ఇరిగేషన్ ప్రాజెక్టులే

-మొదటిపేజీ తరువాయి

భవిష్యత్తులో డిమాండ్ ఉన్న పంటలను అంచనా వేసి వాటి సాగును ప్రోత్సహించాలని, అవసరమైతే రైతులకు ఆయా పంటల విత్తనాలను రాయితీపై అందించాలని చెప్పారు. డిమాండ్ ఉన్న పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించే అంశాన్ని పరిశీలించాలని, ఉల్లి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు వంటి పంటలను ప్రోత్సహించాలని, మల్టీక్రాప్ సాగును పెంచాలని సూచించారు. రైతు బజార్లను యాక్టివేట్ చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పంటల వివరాలను పరిశీలించాలని ఆదేశించారు. రైతులు ఏ పంటలకు బీమా చేయించుకున్నారో తెలుసుకుని, అదే పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలని చంద్రబాబు సూచించారు. బీమా చేసిన పంటకు బదులుగా మరో పంట సాగు చేస్తే బీమా వర్తించని ప్రమాదం ఉన్నందున జిల్లా కలెక్టర్లు స్పష్టమైన జాబితాలు సిద్ధం చేసి రైతులకు వివరించాలని చెప్పారు. ఎల్‌నినో సమయంలో ప్రకృతి వ్యవసాయం, పీఎండీఎస్ విధానాన్ని ప్రోత్సహించాలని, పచ్చదనం తగ్గకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాధార పంటలు, పశుగ్రాసం సాగును ప్రోత్సహించడంతో పాటు మల్చింగ్ కోసం విత్తనాలు వేసి పచ్చదనం తగ్గకుండా చూడాలని, డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లే విధానాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను అంచనా వేసుకుంటూ వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిరంతరం చర్చించాలని, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేలా రైతులు, వినియోగదారులపై భారం పడకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంపై ఇకపై ప్రతి వారం సమీక్షిస్తానని, తాను కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని చంద్రబాబు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం రైతులు, వినియోగదారులపై పడకుండా చూడాల్సిన రెండు అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. విపత్తులను ఆపలేమని, అయితే వాటి ప్రభావాన్ని ప్రజలపై తగ్గించడమే ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తికాలేదని, అవి పూర్తై ఉంటే ఎల్‌నినో వంటి విపత్తుల్లో ఇబ్బందులు ఉండేవి కావని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం పట్టిసీమ నుంచి 8,100 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ప్రకాశం బ్యారేజీకి 6,700 క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. ఈ సీజన్‌లో పట్టిసీమ నుంచి ఇప్పటివరకు 39.5 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తీసుకువచ్చామని, ఈ నీటితో తీవ్రమైన ఎల్‌నినో పరిస్థితుల్లోనూ డెల్టాలోని లక్షల ఎకరాల సాగును కాపాడగలిగామని చెప్పారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా కాలువ పనులను వేగంగా పూర్తి చేసిన స్ఫూర్తితో 36 ప్రాజెక్టులను పూర్తి చేయాలని సూచించారు. కరవు నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడంలో ఈ ప్రాజెక్టులే కీలకమని, గోదావరి–కావేరి అనుసంధానంతో పాటు జేజేఎం ద్వారా ఇంటింటికీ నీరు అందించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. నిర్దేశిత గడువు కంటే నెల ముందుగానే ప్రాజెక్టులు పూర్తి చేయాలని, పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు, అధికారులకు ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపారు. సంకల్పంతో పనులు చేస్తే ప్రాజెక్టులు పూర్తి చేయడం సులభమవుతుందన్నారు. వచ్చే వేసవి వరకు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఇప్పటి నుంచే నీటి సరఫరా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సాధ్యమైనంత మేర చెరువులను నింపి తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, నీటి లభ్యత లేని ప్రాంతాలకు సమీప నీటి వనరుల నుంచి నీటిని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో తిరుమలకు నీటి ఎద్దడి వచ్చినప్పుడు వంద రోజుల్లో పైప్‌లైన్ వేసి నీటి సంక్షోభాన్ని నివారించామని గుర్తుచేశారు. ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తే నీటి సంక్షోభాన్ని సులభంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందన్నారు. నీటి సరఫరాతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, జలధార పనులు నిరంతరం కొనసాగించాలని, ట్రెంచ్‌ల తవ్వకాలు, స్ట్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అన్నమయ్య జిల్లా తరహాలో అంతర్గత బేసిన్లను అనుసంధానించి భూగర్భ జలాలను పెంచాలని, చెరువులు నింపే అంశంపై బ్లూప్రింట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎల్‌నినో సంక్షోభ సమయంలో శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కరవు నివారణ చర్యల్లో భాగంగా పశువుల షెడ్లు, పశువుల దాణాకు కొరత రాకుండా చూడాలని, వ్యవసాయ, పశుసంవర్ధక, జలవనరులు, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. హార్టికల్చర్ రంగానికి మరింత ప్రోత్సాహం కల్పించే చర్యల్లో భాగంగా ఈ నెలలోనే గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేస్తామని చంద్రబాబు తెలిపారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు తీర ప్రాంత ప్రజలను, మత్స్యకారులను అధికారులు అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోంది. దీని ఫలితంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని జిల్లాల్లో రానున్న కొద్ది రోజుల పాటు వాతావరణం చల్లబడనుంది. పలుచోట్ల ఆకాశం మేఘావృతమై ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గంటకు 60 కి.మీ వేగంతో గాలులు

తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, గరిష్టంగా 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బలమైన గాలుల కారణంగా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సముద్ర తీరానికి వెళ్లొద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. మత్స్యకారులకు 48 గంటల హైఅలర్ట్ : సముద్రం అల్లకల్లోలంగా మారిన నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మత్స్యకారులకు అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 48 గంటల పాటు ఎవరూ చేపల వేటకు సముద్రంలోకి వెళ్లరాదని ఆదేశాలు ఇచ్చింది. సముద్రంలో అలల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నందున చిన్న పడవలు, మరబోట్లు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

అబద్ధాలు.. డ్రామాలు.. డైవర్షన్లు

-మొదటిపేజీ తరువాయి

సాక్ష్యాధారాలతో ఇదేమిటని ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగుతారు. ఇలా అయితే వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం ఎలా ఏర్పడుతుంది. లంచాలు తీసుకుని అర్హత లేని వారికి ఉద్యోగాలిచ్చుకుంటూ పోతే వ్యవస్థ కుప్పకూలిపోతుంది. వ్యవస్థలో మార్పు రావాలి. డీఎస్సీ స్కామ్‌పై పారదర్శకంగా సీబీఐ విచారణ జరపాలి, ఈ స్కామ్‌కు బాధ్యత వహిస్తూ మంత్రి లోకేశ్ రాజీనామా డిమాండ్‌తో వైఎస్సార్‌సీపీ అన్ని విధాలుగా పోరాటాలు చేస్తుంది.' అని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఆయన ఏమన్నారో ఆయన మాటల్లోనే.. నువ్వు పరీక్ష రాయకుండానే ఉద్యోగాలు ఇస్తానంటున్నావు. నీకు నచ్చిన వారికి డబ్బులు తీసుకొని స్కామ్‌లు చేస్తూ ఉద్యోగాలు ఇస్తున్నావు. అర్హత ఉండాలి కదా? ఎలాంటి అర్హత లేకుండా నీకు నచ్చాడని, నీకు డబ్బులు ఇచ్చాడని నీ ఇష్టారాజ్యంగా ప్రభుత్వ, టీచర్ ఉద్యోగాలు ఇచ్చేస్తానంటే ఎలా? ఇదేమిటని ప్రశ్నిస్తే తప్పవుతుందా? ఉద్యోగాలు భర్తీ చేసేటప్పుడు పారదర్శకంగా ఒక పరీక్ష పెట్టాలి. ఆ పరీక్షలో ఉత్తీర్ణత పొందాలి. అలా ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగాలిచ్చే సమయంలో ఒకటి రెండు తప్పిదాలు జరిగితే పొరపాటు చేశావ్ లే అని అనుకోవచ్చు. కానీ ఇక్కడ కావాలనే పెద్ద మోసం చేసినట్టు స్పష్టంగా కన్పిస్తోంది. ఏ పరీక్ష రాయకుండానే 372 పోస్టులు ఇచ్చేందుకు స్కెచ్ వేశావు. ఉద్యోగాలకు పరీక్షలు రాయనవసరం లేదని ఏకంగా నువ్వు జీవోలు ఇచ్చావు. ఇదే రీతిలో మిగిలిన ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకోవాలనుకున్నావ్. ఇది తప్పు కాదా? పైగా ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతారా?

డైవర్షన్.. డ్రామాలు.. అబద్ధాలు.. ఇదే చంద్రబాబు బ్రతుకు

చంద్రబాబు అనే వ్యక్తి అబద్ధాల మీద అబద్ధాలు..డైవర్షన్ మీద డైవర్షన్..ఒక డ్రామా చేస్తాడు. డీఎస్సీ స్కామ్--1 కానీ, డీఎస్సీ స్కామ్--2 కానీ ఇవన్నీ కూడా ఆధారాలతో సహా నేను చూపించాను. పక్కా ఆధారాలు, సాక్ష్యాలతో ప్రశ్నిస్తున్నా. ఈ ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు చిత్తశుద్ధితో సమాధానాలు చెప్పాలి. కానీ మేము అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పేటప్పుడు కూడా కళ్లార్పకుండా అబద్ధాలు చెబుతున్నారు. ఎఫ్ఐఆర్‌లో అనుమానాస్పదం (సస్పెక్ట్) అని రాశారు. స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారు. అరెస్ట్ చేయలేదని వాళ్ల రిపోర్టులే చెబుతున్నాయి. కానీ అరెస్ట్ చేసినట్టు. జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్టు అసెంబ్లీలోనే అడ్డంగా బొంకేస్తున్నారు. పైగా అధికారులతో ప్రెస్ మీట్ పెట్టి మరీ ఏం చెప్పించారు.. ఏడుసార్లు వెరిఫికేషన్ తర్వాతే ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మేము ఆధారాలతో బయటపెడుతున్నాం.. కాబట్టి దిక్కుతోచని, తప్పనిసరి పరిస్థితుల్లో చేసిన తప్పులను ఒప్పుకోక తప్పని పరిస్థితి వచ్చింది.

నిరుద్యోగ జీవితాలతో చెలగాటాలా?

డీఎస్సీ కుంభకోణంపై పోరాటం ఇంత పెద్దది కాకపోతే..జగన్ అనే వ్యక్తి ప్రశ్నించకపోతే డీఎస్సీ మాదిరిగానే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్‌కు వర్తింపచేసేవారు. పరీక్షలు లేకుండానే టీచర్ పోస్టులు కట్టబెట్టిన వీళ్లు ఏపీపీఎస్సీలో కూడా పరీక్షలు లేకుండానే ఉద్యోగాలు అమ్మేసుకోవాలని చూశారు. అటవీ శాఖలోని 814 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే అందులో 40 స్పోర్ట్స్ కోటా పోస్టులను పరీక్ష లేకుండా కేవలం స్పోర్ట్స్ సర్టిఫికెట్స్ ఆధారంగా భర్తీ చేసేందుకు డీఎస్సీలో ఉపయోగించిన జీవో నెం.4నే ఇక్కడ వర్తింపచేయాలని చూశారు. డీఎస్సీలో అక్రమాలు బయటపడగానే ఇవి కూడా వెలుగులోకి వస్తాయనే భయంతో రిక్రూట్‌మెంట్‌ను మధ్యలో ఆపేశారు.
ఈ 40 పోస్టుల జాబితా బయటపడితే తమ బాగోతం కూడా బయటపడుతుందనే ఉద్దేశంతో మిగిలిన 774 పోస్టుల భర్తీని నిలిపివేశారు. లక్షలమంది పిల్లలు పోటీ పరీక్షల కోసం జీవితాలను ఫణంగా పెట్టి సంవత్సరాల తరబడి ప్రిపేర్ అవుతారు. లక్షల రూపాయలు ఖర్చుచేస్తారు. ఇంత కష్టపడితే చివరకు స్కామ్‌లతో ఇష్టారాజ్యంగా నచ్చిన వాళ్లకు లంచాలు తీసుకుని నియామకాలు చేస్తూ నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతున్నారు.
ఇలా అర్హత లేని వారికి ఉద్యోగాలు కట్టబెడుతూ సమాజానికి ఏం సందేశం పంపిస్తున్నారని సూటిగా ప్రశ్నిస్తున్నా. అమ్ముకానికి ప్రభుత్వ ఉద్యోగాలు అనే ధోరణి కొనసాగితే డీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్, ఏపీపీఎస్సీ ఇలా ఏ నోటిఫికేషన్ వచ్చినా సరే ఎవరైనా ఎగ్జామ్స్ రాస్తారా? ఉద్యోగాలకు ప్రిపేర్ కావడం ఎందుకనే నిర్లిప్త వైఖరి వారిలో రాదా? ఏదైనా ఫర్ సేల్ అంటే ఇక చదువులు ఎందుకు? కష్టపడడం ఎందుకు? ఏమిటీ జీవితం అనిపించదా? అని ప్రశ్నిస్తున్నా. పాలకులుగా ఉన్న మనం ఏం చేస్తా ఉన్నాం. పరిపాలన అంటే ఇదేనా?

ఏపీ రైల్వే కనెక్టివిటీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి



రేణిగుంట–అరక్కోణం మార్గంలో రైళ్లు ఇకపై జెట్ స్పీడ్‌తో పరుగులు పెట్టనున్నాయి. కేంద్ర కేబినెట్ ఆమోదించిన మెగా రైల్వే ప్రాజెక్టులలో భాగంగా రూ.1,157 కోట్లతో ఏపీ పరిధిలో చేపట్టబోయే 3, 4వ లైన్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

తెలుగు రాష్ట్రాల రవాణా రంగానికి జీవనాడి

దక్షిణ భారతదేశంలో దశాబ్దాలుగా ప్రయాణికులను వేధిస్తున్న రైళ్ల రద్దీ సమస్యకు చెక్ పెట్టేందుకు, సరుకు రవాణాను పరుగులు పెట్టించేందుకు కేంద్ర కేబినెట్ భారీ మల్టీ–ట్రాకింగ్ ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటకలను కలుపుతూ 10,021 కోట్ల అంచనా వ్యయంతో 5 నూతన ప్రాజెక్టులు పట్టాలెక్కనున్నాయి. పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద చేపడుతున్న ఈ భారీ కసరత్తు ద్వారా మొత్తం 17 జిల్లాల్లో 540 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్ల విస్తరణ జరగనుంది.
అరక్కోణం – రేణిగుంట మధ్య 77 కిలోమీటర్ల మూడు, నాలుగు లైన్ల నిర్మాణం ఈ ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి. ఇవి పూరైతే ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీకి పూర్తిగా తెరపడనుంది. తిరుమల వేంకటేశ్వర స్వామి , తిరుచానూరు పద్మావతి అమ్మవారు, అలాగే తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయానికి వెళ్లే లక్షలాది మంది భక్తులకు ఈ అదనపు లైన్లు వేగవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయి. 2029 –30 నాటికి పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల రవాణా రంగానికి జీవనాడిలా మారబోతున్నాయని రైల్వే వర్గాలు అంచనా వేస్తున్నాయి.

వైష్ణవ్‌కు కృతజ్ఞతలు చెప్పిన చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అనుసంధానాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం కీలక సహకారం అందించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో, రేణిగుంట–అరక్కోణం మార్గంలో 46 కిలోమీటర్ల మేర మూడో–నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఆయన ప్రకటించారు. సుమారు రూ.1,157 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు వల్ల ఆ మార్గంలో రద్దీ గణనీయంగా తగ్గడమే కాకుండా, రైళ్ల రాకపోకలలో సమయపాలన మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. తిరుపతికి ర

ఆలయంలో చోరీ.. కేసును 72 గంటల్లో ఛేదించిన పోలీసులు

- నిందితుల వద్ద నుంచి పూర్తి చోరీ సొత్తు స్వాధీనం
- సీసీ కెమెరాల ఆధారంతో కేసు ఛేదింపు
- రూ.15 లక్షల విలువైన చోరీ సొత్తు రికవరీ



జగ్గయ్యపేట, మహానగర్

చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముక్త్యాల గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో జరిగిన చోరీ కేసును జిల్లా పోలీసులు 72 గంటల్లో ఛేదించారు. నిందితుల నుంచి సుమారు రూ.15 లక్షల విలువైన పూర్తి చోరీ సొత్తుతో పాటు నేరానికి ఉపయోగించిన మారుతి సుజుకి ఫ్రాంక్స్ కారును స్వాధీనం చేసుకున్నారు. ఆలయంలో చోరీ జరిగినట్లు ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఆదేశాల మేరకు, రూరల్ డిప్యూటీ కమిషనర్ బి. లక్ష్మీనారాయణ సూచనలతో, నందిగామ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో జగ్గయ్యపేట ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లోని అత్యాధునిక సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి అనుమానితులను గుర్తించారు. వారు పాత నేరస్తులుగా గుర్తించి వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. పక్కా సమాచారం మేరకు కోదాడ శివారులో ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా, ఆలయంలో చోరీకి పాల్పడినట్లు వెల్లడైంది. అరెస్టైన వారిలో ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలానికి చెందిన కారం సాంబయ్య (28), నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాయిపల్లికి చెందిన దేరంగుల మల్లేష్ (36), పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన బత్తుల కోటయ్య అలియాస్ కోట కోటేశ్వరరావు (29) ఉన్నారు. ముగ్గురూ గతంలో జైలు శిక్ష అనుభవించిన సమయంలో పరిచయమయ్యారని పోలీసులు తెలిపారు. కోటయ్య ముత్యాల సమీపంలోని జయంతిపురం గ్రామానికి అల్లుడు కావడంతో అత్తగారింటికి తరచూ వచ్చిపోతుండేవాడని, ఈ ప్రాంతంలోని దేవాలయాలు, పరిసరాలపై పూర్తి అవగాహన ఉండటంతో మిగిలిన ఇద్దరితో కలిసి రెక్కీ నిర్వహించి చోరీకి పాల్పడినట్లు వెల్లడించారు. నేరం జరగడానికి ముందు రోజు ఆలయం, పరిసర ప్రాంతాలకు వచ్చిన భక్తులు, వాహనాల కదలికలను సీసీ కెమెరాల ద్వారా నిశితంగా పరిశీలించిన పోలీసులు అనుమానాస్పద కారును గుర్తించారు. కార్ నంబర్, సీసీ కెమెరా ఫుటేజీలోని వ్యక్తుల ఫొటోల ఆధారంగా నిందితుల కదలికలపై నిఘా పెట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ డీసీపీ బి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలను అరికట్టి ప్రజలకు భద్రత కల్పించేందుకు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఆధ్వర్యంలో సుమారు 13 వేల అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషించాయని, నేరస్థులను వేగంగా గుర్తించేందుకు అవి పోలీసులకు బలమైన సాధనంగా ఉపయోగపడ్డాయని చెప్పారు. గ్రామాలు, వ్యాపార సముదాయాలు, ఆలయ కమిటీలు తమ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాల నివారణకు సహకరించాలని కోరారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముఖ్యమైన దేవాలయాల్లో అత్యాధునిక సీసీ కెమెరాలతో పాటు రాత్రివేళ భద్రత కోసం గార్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చోరీ జరిగిన ఆలయంలోనూ పహారా కోసం గార్డు ఉన్నారని, జిల్లాలోని దేవాలయాల భద్రతపై ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

స్వచ్ఛతాన్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి లోకేష్

అక్టోబర్ 2న విజయవాడలో భారీస్థాయిలో నిర్వహణ

స్వచ్ఛతా రన్‌లో పాల్గొనేందుకు ఈ నెల 20లోగా ఆన్‌లైన్ నమోదు

అమరావతి, మహానగర్

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న విజయవాడలో భారీస్థాయిలో నిర్వహించనున్న స్వచ్ఛతాన్ పోస్టర్‌ను మానవ వనరుల అభివృద్ధి, విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం రాత్రి తాడేపల్లి మండలం ఉండవల్లి పరిధిలో కరకట్ట పక్కన ఉన్న తన నివాసంలో ఆవిష్కరించారు. స్వచ్ఛతా రన్‌లో పాల్గొనేవారు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అమరావతి రన్నర్స్ డాట్ కామ్ పోర్టల్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఈవెంట్ నిర్వహణ సంస్థ అమరావతి రన్నర్స్ అధ్యక్షుడు రమేష్ రావి, బృంద సభ్యులు పాల్గొన్నారు. అక్టోబర్ 2న ఉదయం 5 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియం వద్ద స్వచ్ఛతా రన్ ప్రారంభమవుతుంది. అమరావతి రన్నర్స్ ఆధ్వర్యంలో 5కే, 10కే, 21.1కే (హాఫ్ మారథాన్) మూడు కేటగిరీల్లో రన్ నిర్వహించనున్నారు. బాలురు, బాలికలు, యువతతో పాటు అన్ని వయసుల వారు పాల్గొనేలా అవకాశం కల్పిస్తున్నారు. పాల్గొనేవారికి టీషర్ట్‌తో పాటు అల్పాహారం అందించనున్నారు. అన్ని విభాగాల్లో విజేతలకు దాదాపు రూ.10 లక్షల విలువైన బహుమతులతో పాటు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయనున్నారు. రన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందిస్తారు. పాల్గొనదలిచిన వారు ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 10 వేల మంది స్వచ్ఛతా రన్‌లో పాల్గొనే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతలో శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించడం ఈ రన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విజయవాడలో ఇటువంటి భారీ స్థాయి రన్ నిర్వహించడం విద్యార్థులు, యువతకు మంచి అవకాశంగా భావిస్తున్నారు.



హజ్ యాత్రికులకు వైద్య పరీక్షలు.. మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచిత శిక్షణ

- హజ్ యాత్రికులు శారీరక దృఢత్వ ధ్రువీకరణ పత్రాలను గడువులోగా పొందాలి
- గ్రూప్-1 ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు 15వ తేదీ వరకు పొడిగింపు
- మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



అమరావతి, మహానగర్

పవిత్ర హజ్ యాత్ర-2027 (1448-హెచ్)కు ఎంపికైన హాజీలకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య, శారీరక దృఢత్వ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా సర్కులర్ ప్రకారం ఎంపికైన యాత్రికులు నిర్దేశిత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకుని శారీరక దృఢత్వ ధ్రువీకరణ పత్రాలు పొందాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు రాష్ట్ర హజ్ కమిటీ ఆదేశాలు జారీ చేసిందన్నారు. డీఎంహెచ్ఓలు, ఆయా జిల్లాల హజ్ సొసైటీల ప్రతినిధులు సమన్వయంతో వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. వైద్య పరీక్షల నివేదికలు, అసలైన శారీరక దృఢత్వ ధ్రువీకరణ పత్రాలను భద్రంగా ఉంచుకోవాలని, తదుపరి వైద్య పరీక్షలు, టీకాల సమయంలో అవి అవసరమవుతాయని పేర్కొన్నారు. అవసరమైన పత్రాలను హజ్ కమిటీ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో ఈ నెల 15వ తేదీలోగా అప్‌లోడ్ చేయాలని లేదా రాష్ట్ర, జిల్లా హజ్ కమిటీ కార్యాలయాల్లో సమర్పించాలని సూచించారు. ఇదే సమయంలో జాబ్ క్యాలెండర్-2026ను అనుసరించి గ్రూప్-1 పరీక్షలకు పోటీపడే మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు ఫరూక్ తెలిపారు. మైనారిటీ సంక్షేమశాఖ పరిధిలోని సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం) ఆధ్వర్యంలో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరుకావాలనుకునే మైనారిటీ అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించడమే ఉచిత శిక్షణా కార్యక్రమం ఉద్దేశమన్నారు. మరిన్ని వివరాల కోసం సీఈడీఎం వెబ్‌సైట్‌ను లేదా 08645-297535, 7386789966 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నేడు నందిగామలో స్పెషల్ గ్రీవెన్స్

విజయవాడ, మహానగర్



ఈ నెల 11న "ఒక నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. నందిగామ మధిర రోడ్డులోని ఆర్.ఎస్. గార్డెన్స్‌లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించనున్నారని, జిల్లాస్థాయి అధికారులు కార్యక్రమంలో పాల్గొని సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు. నందిగామ నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు.

విజయవంతంగా మానసిక ఆరోగ్య అవగాహన, శిక్షణ కార్యక్రమం



విజయవాడ, మహానగర్

నేటి సమాజంలో పెరుగుతున్న మానసిక ఒత్తిళ్లను అధిగమించేందుకు ప్రణాళికాబద్ధమైన జీవనశైలి, సమయపాలన ఎంతో అవసరమని మానసిక నిపుణులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికార యంత్రాంగం మానవ అభివృద్ధి సెల్ ఆధ్వర్యంలో ఆకర్ష ఫౌండేషన్ భాగస్వామ్యంతో గురువారం స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో స్వర్ణ వార్డు కార్యదర్శులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ముఖ్య వక్త నవితాశ్రీ సుమారు 25 నిమిషాలపాటు 'జాకబ్సన్ రిలాక్సేషన్', 'హిప్నోటిక్ రిలాక్సేషన్', యోగా, ధ్యాన విధానాలపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. సమయపాలన పాటించడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకుని పనిసామర్థ్యాన్ని మరింత పెంచుకోవచ్చని ఆమె సూచించారు. కార్యక్రమం అనంతరం మానసిక ఆరోగ్య రంగంలో నవితాశ్రీ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా డాక్టర్ గర్రే శంకరరావు, డాక్టర్ టి.ఎస్. రావు, జగదీష్, నోడల్ ఆఫీసర్ జి. జ్యోతి ఆమెను సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

కీళ్లు, ఎముకల సంరక్షణ అందరి బాధ్యత

లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ల లీలారాణి

లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



విశాఖపట్నం




ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో వ్యవహరించాలని, కీళ్లు, ఎముకల సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ల లీలారాణి సూచించారు. లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా పరిషత్ సహకారంతో స్థానిక ప్రజల కోసం ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గురువారం జరిగిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించగా, మొత్తం 100 మంది లబ్ధి పొందారు. శిబిరంలో యాంత్రోపోమెట్రిక్ కొలతలు, నడుము-ఒంటి నిష్పత్తి, హిమోగ్లోబిన్, రాండమ్ బ్లడ్ షుగర్, రక్తపోటు, బాడీ కంపోజిషన్, ఎముక ఖనిజ సాంద్రత తదితర పరీక్షలు నిర్వహించారు. వైద్యులు, న్యూట్రిషనిస్ట్, యోగా థెరపిస్ట్‌ల ద్వారా ఉచిత సలహాలు, సంప్రదింపులు అందించారు. ఈ సందర్భంగా ఆళ్ల లీలారాణి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై లీ ఫౌండేషన్ ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగానే ఎముకలు, కీళ్ల ఆరోగ్యంపై ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని, డాక్టర్ రావు బాబు, న్యూట్రిషనిస్ట్ క్రాంతి, యోగా థెరపిస్ట్ అఖిల్ సూర్య తేజ, లీ టీమ్ సభ్యులతో పాటు జెడ్పీ విశాఖ సీఈఓ నారాయణమూర్తి, డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్, జెడ్పీ చైర్మన్ జె.సుభద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రత్నకుమార్, కోఆర్డినేటర్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

షెల్ పార్టీల దందా

షెల్ కంపెనీల గురించి చాలా మంది వింటారు. కానీ షెల్ రాజకీయ పార్టీలు కూడా ఉంటాయి. సేఫ్ గా అక్రమ సొమ్మును చెలామణిలోకి తెచ్చుకోవడానికి ఈ పార్టీలు ఉపయోగపడతాయి. పార్టీలు నమోదవుతాయి. ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు ఉండరు, ప్రజల్లో ఉనికి ఉండదు, ఆఖరుకు కార్యాలయాలకు తాళాలు వేసి ఉంటాయి.. కానీ వేల కోట్ల రూపాయల చందాలు మాత్రం ఈ పార్టీలకు అందుతూ ఉంటాయి. షెల్ రాజకీయ పార్టీలు అంటే కేవలం కాగితాల మీద మాత్రమే ఉంటూ, ఎలాంటి నిజమైన రాజకీయ లేదా ఎన్నికల కార్యకలాపాలు నిర్వహించకుండా, ప్రధానంగా పన్ను మినహాయింపులు, మనీలాండరింగ్ కోసం ఉపయోగపడే నకిలీ లేదా నిష్క్రియ రాజకీయ పార్టీలు2023-24 ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే గుజరాత్‌కు చెందిన ఆరు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఏకంగా రూ. 1,700 కోట్ల విరాళాలు లభించాయి. దేశంలోని ఐదు ప్రధాన జాతీయ పార్టీలైన కాంగ్రెస్, ఆప్, బిఎస్పి, సిపిఎం, ఎన్సీపీలన్నీ కలిసి సేకరించిన మొత్తం విరాళాలు రూ. 1,480 కోట్లు కన్నా ఈ ఆరు అనామక పార్టీల నిధులే ఎక్కువ. సాధారణంగా షెల్ కంపెనీలను పెట్టి నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకునే అక్రమార్కులు, ఇప్పుడు ఇన్కమ్ టాక్స్ మినహాయింపులు లభించే రాజకీయ పార్టీలను షెల్ పార్టీలు గా మార్చేసి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు.ఇందులో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. ఏకంగా రూ. 620 కోట్లకు పైగా విరాళాలు పొందిన ఆమ్ జనమత్ పార్టీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసింది కేవలం ఒక్కటంటే ఒక్క స్థానంలో మాత్రమే! అటు నాలుగైదు పార్టీల చిరునామాలు అహ్మదాబాద్‌లోని నరోడా అనే ఒకే ఒక్క ప్రాంతంలో కేంద్రీకృతమై ఉండటం, ఆఫీసులన్నీ ఖాళీగా ఉండటం చూస్తుంటే ఇవి పక్కా వ్యూహంతో నడుస్తున్న హవాలా ముఠాలనే అనుమానాలు బలపడుతున్నాయి. ప్రజారోగ్యం, ప్రజా సంక్షేమం పేరుతో వందల కోట్లు ఖర్చు చేసినట్లు రికార్డుల్లో చూపిస్తున్నప్పటికీ, దానికి సంబంధించిన ఎటువంటి బ్యాంక్ స్టేట్‌మెంట్లు లేదా అధికారిక ఆధారాలు లేకపోవడం ఈ షెల్ నెట్‌వర్క్ అసలు రంగును బయటపెడుతోంది.గతంలో 2019 నుండి 2024 మధ్య కాలంలో గుజరాత్‌కు చెందిన 10 అనామక పార్టీలు రూ. 4,300 కోట్లు సేకరించినట్లుగా నివేదికలు ఉన్నాయి. అంటే దేశీయంగా పన్ను ఎగవేతదారులు, కార్పొరేట్ దందాలు నడిపే మూకలు , నల్లధన తిమింగలాలు తమ అక్రమ సంపాదనను సురక్షితంగా రౌండ్-ట్రిప్పింగ్ చేయడానికి, ఎన్నికల నిధుల పేరుతో చట్టపరమైన రక్షణ పొందడానికి ఈ షెల్ పొలిటికల్ పార్టీలను ఒక లాండరింగ్ ఏజెంట్లుగా వాడుకుంటున్నాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమైన ఎన్నికల వ్యవస్థను, పన్ను మినహాయింపు చట్టాలను ఆసరాగా చేసుకుని దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులనే తొలుస్తున్న ఈ వ్యవహారం ముమ్మాటికీ ఆర్థిక నేరమే.దేశంలో ఉన్న 2,700 పైచిలుకు పార్టీల కార్యకలాపాలపై కేంద్ర ఎన్నికల కమిషన్ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ , ఆదాయపు పన్ను శాఖలు తక్షణమే ఉమ్మడి విచారణ జరపాల్సిన అవసరం ఉంది. సుప్రీం కోర్టుతీర్పురాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడానికి షెల్ కంపెనీలను ఉపయోగించే అవకాశంపై భారత ఎన్నికల సంఘం వ్యక్తం చేసిన ఆందోళనలను కారణంగా చూపుతూ, ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేశారు.2017లో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా షెల్ కంపెనీలుగా పేర్కొన్న 300కు పైగా సంస్థల జాబితాలో ఉన్న కనీసం నాలుగు సంస్థలు, 2013-14 మరియు 2022-23 ఆర్థిక సంవత్సరాల మధ్య బీజేపీకి నేరుగా మొత్తం రూ. 4.94 కోట్లు విరాళంగా ఇచ్చాయని న్యూస్‌లాండ్రీ ఇప్పుడు కనుగొంది.వాటిలో రెండు షెల్ సంస్థలుగా జాబితా చేయబడక ముందే బీజేపీకి విరాళాలు ఇవ్వగా, వ్యాపార ఆంక్షలు విధించబడిన సెబీ షెల్ కంపెనీల జాబితా నుండి ఆ నాలుగు సంస్థలను ఇంకా తొలగించలేదు.దాదాపు ఒక నెల తర్వాతనివేదించబడిందిగత ఐదు ఆర్థిక సంవత్సరాలలో 30 కంపెనీలు బీజేపీకి రూ. 335 కోట్ల విరాళాలు ఇవ్వడానికి, కేంద్ర దర్యాప్తు సంస్థ చర్యలకు మధ్య సంబంధం ఉన్నట్లు కనిపించినప్పటికీ, ఇప్పుడు మేము మరో 11 కంపెనీలను కనుగొన్నాము ? ఇవి 2016-17 నుండి 2022-23 వరకు బీజేపీకి రూ. 62.27 కోట్లు విరాళాలు ఇచ్చి, అదే కాలంలో కేంద్ర దర్యాప్తు సంస్థ చర్యలను ఎదుర్కొన్నాయి.నిధుల మూలాలను శోధించకుండా, క్షేత్రస్థాయిలో ఉనికి లేని ఇటువంటి బోగస్ పార్టీల గుర్తింపును రద్దు చేయడంతో పాటు, రాజకీయ నిధుల పేరుతో సాగుతున్న ఈ శ్వేతపత్ర ఆర్థిక ఉగ్రవాదానికి చట్టపరమైన కఠిన చర్యల ద్వారా శాశ్వత ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందన్న అభిప్రాయం వినిపిస్తోంది. దాతలు ఈ పార్టీలకు కోట్ల రూపాయల విరాళాలు ఇచ్చినట్లు చూపించి ఐటీ మినహాయింపు పొందుతారు. ఆ తర్వాత సదరు పార్టీ నిర్వాహకులు కొంత శాతం 'సర్వీస్ చార్జ్' (కమిషన్) మినహాయించుకుని, మిగిలిన నగదును దాతలకు తిరిగి ఇచ్చేస్తారని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు


నిరంకుశత్వంపై ధర్మాగ్రహం



ఒకసారంటూ జనం ఓట్లతో గద్దెనెక్కాక ఇష్టారాజ్యంగా పాలించవచ్చునని భావించే పాలకులకూ, వారి అడుగులకు మడుగులొత్తే ఉన్నతాధికారులకూ అలహాబాద్ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు చెంపపెట్టు. అక్రమమో, సక్రమమో... ఒక కేసులో అరెస్టయ్యాక, పాలకులు తల్చుకుంటే ఎన్నాళ్లయినా చెరసాలపాలు కాకతప్పదన్న భయాందోళనలు ప్రజల్లో వ్యాపింపజేయటానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తుంటాయి. ఇటీవలి సంవత్సరాల్లో ఆ జాడ్యం మరింత ముదిరింది. జనాన్ని సంఘటితపరిచే వారితో కఠినంగా వ్యవహరిస్తే ఇతరులు బెదిరిపోతారనీ, అంతా 'పరిష్కారం' అవుతుందనీ ప్రభుత్వాలనుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ న్యాయస్థానాల వైఖరెలా ఉండాలో, ప్రాథమిక హక్కుల అమలుకు ఎంతగా ప్రాధాన్యమివ్వాలో జస్టిస్ అతుల్ శ్రీధరన్, జస్టిస్ అచల్ సచ్‌దేవ్‌లతో కూడిన ధర్మాసనం చూపించింది. ఈ నిరసనల్లో పాల్గొన్న న్యాయశాస్త్ర విద్యార్థిని ఆకృతి చౌధరీపైనా, మరికొందరిపైనా మొన్న ఏప్రిల్‌లో జాతీయ భద్రతా చట్టాన్ని (ఎన్ఎస్ఏ) ప్రయోగించి గౌతమ్ బుద్ధనగర్ జిల్లాలోని కస్నా జైలుకు పంపారు. తగిన కారణం లేకుండా, ఏకపక్షంగా ఎన్ఎస్ఏ వంటి కఠినమైన చట్టాన్ని ప్రయోగించటంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసి, ఆమెకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలనీ, ఈ మొత్తాన్ని జిల్లా మేజిస్ట్రేట్ (కలెక్టర్) మొదలు పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి వరకూ అందరి జీతాల్లోనూ కోతబెట్టి అందించాలనీ ఆదేశించింది.

కేసు పూర్వాపరాలు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా పరిసర ప్రాంతాల్లోని ఫ్యాక్టరీ కార్మికులకు రోజూ 10 నుంచి 12 గంటలు పనిచేస్తే నెలకు రూ. 10,000 నుంచి రూ. 13,000 వరకూ వేతనం లభిస్తుంది. హరియాణాలోనూ, దాని పరిధిలోకొచ్చే పొరుగునున్న గురుగ్రామ్‌లోనూ ఈ తరహా కార్మికుల కనీస వేతనాన్ని 35 శాతం పెంచి రూ. 15,000గా నిర్ధారించారు. తమకూ వేతనాలు పెంచాలనీ, అది రూ. 20,000వరకూ ఉండాలనీ నోయిడా కార్మికులు డిమాండ్ చేస్తూ నిరసనలకు దిగారు. ఇందులో ఏం వైపరీత్యం ఉంది? వారు డిమాండ్ చేసినంతా ఇవ్వటం సాధ్యం కాకపోవచ్చు. చర్చలకు పిలిస్తే కలిగే నష్టమేమిటి? ఈ కార్మికులకు వేతనం ఒక్కటే సమస్య కాదు. నియామక పత్రాలుండవు కనుక అదనపు చాకిరీకి అదనంగా ఏమీ రాదు. వారాంతపు సెలవులుండవు. పీఎఫ్, ఆరోగ్య బీమా వంటివి లేవు. నిర్దిష్టంగా ఒక తేదీకి వేతనాలు, భద్రతా ప్రమాణాలు కనబడవు. మహిళా కార్మికుల స్థితి మరింత ఘోరం. కార్మికులకొచ్చే వేతనాల్లో కాంట్రాక్టర్ల అక్రమ కోతలు సరేసరి. 58.2 శాతం మందికి అసలు నియామక పత్రాలే లేవు. 47 శాతం మందికి వేతనంతో కూడిన సెలవు లేదు. అరకొరగానైనా రోజులు గడిచినంత కాలం ఎవరూ ప్రశ్నించలేదు. కానీ గడ్డురోజులు దాపురించాక మౌనంగా ఉండలేకపోయారు. ఇవన్నీ ప్రభుత్వ పెద్దలకు తెలియదని కాదు. అయినా ఎడాపెడా కేసులు పెట్టి జైళ్లకు పంపితే అంతా సమసిపోతుందని భావించారు. ఆకృతి తదితరులు నిరసనలో హింసకు కుట్ర పన్నారని, జనాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని చెప్పడానికి వాట్సాప్ మెసేజ్‌లు లేదా ఇతరత్రా ఆధారాలు చూపలేకపోయారని ధర్మాసనం వ్యాఖ్యానించటం గమనార్హం. న్యాయమైన కోర్కెల్ని శాంతియుతంగా తెలపడానికి శాంతిభద్రతలకు విఘాతం సాకుతో అవకాశం ఇవ్వకపోవటం నిరంకుశ పాలనకు దారితీస్తుందని అభిప్రాయపడింది. విధుల్ని సక్రమంగా నిర్వర్తించే అధికారుల్నీ, పోలీసులనూ జనం దేవతలే అసూయ పడేంతగా నెత్తినపెట్టుకుంటారనీ, అక్రమ చర్యలకు పాల్పడితే అందుకు విరుద్ధమైన ఫలితాలొస్తాయనీ హెచ్చరించింది. ఉత్తరప్రదేశ్ ఒక్కటే కాదు... పలు రాష్ట్రాల్లో పోలీసులు అధికార పార్టీకి తొత్తుల్లా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ నేతలనూ, కార్యకర్తలనూ, సామాజిక మాధ్యమాల బాధ్యులనూ అక్రమ కేసులతో వేధిస్తున్నారు. నెలల తరబడి జైళ్లపాలు చేస్తున్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ఎన్నిసార్లు చీవాట్లు పెట్టినా మార్పు లేదు. కానీ ఎల్లకాలమూ ఇది సాగదు. ఇదే వరస కొనసాగితే ఏపీలోనూ కఠిన చర్యలు తీసుకునే స్థితి ఏర్పడుతుంది. అప్పుడు పాలకులూ, వారి రెడ్ బుక్‌లూ అధికారుల్ని రక్షించటం అసాధ్యం.

మొదలైనచోటే ముగిసిన వివాదం!



హైదరాబాద్ నల్సార్ లా యూనివర్సిటీ విద్యార్థుల వివాదం సుప్రీంకోర్టులో మొదలై అక్కడే ముగిసింది. లా విద్యార్థుల మీద, టీచింగ్ సిబ్బంది మీద క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం 'బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా'కు లేదని సుప్రీంకోర్టు సెప్టెంబరు 3న తీర్పు చెప్పింది.

సెప్టెంబరులో జరగాల్సిన నల్సార్ లా యూనివర్సిటీ కాన్వొకేషన్‌కు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించారు. ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా పట్టాలు తీసుకోవడం న్యాయశాస్త్ర విద్యార్థులకు గొప్ప అవకాశం. కానీ నల్సార్ విద్యార్థులు దానికి అభ్యంతరం చెప్పారు. జస్టిస్ సూర్యకాంత్‌కు రాజ్యాంగ ప్రధాన విలువల మీద గౌరవం లేదనీ, అలాంటివారి చేతుల మీదుగా తాము పట్టాలు తీసుకోబోమనీ అన్నారు. దీంతో యూనివర్సిటీ జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించే ఆలోచనను విరమించుకుంది. కానీ, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాకు వ్యతిరేకంగా విద్యార్థులు నిరసనలు తెలపడం పట్ల బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ ఏడాది నల్సార్ యూనివర్సిటీ నుంచి పట్టభద్రులైన వారిని దేశంలో ఏ బార్ అసోసియేషన్?లోనూ నమోదు చేసుకోరాదని బీసీఐ అధ్యక్షులు మానన్ కుమార్ మిశ్రా తీవ్రమైన ఉత్తర్వు జారీచేశారు. మానన్‌కుమార్ మిశ్రా బీజేపీకి సన్నిహితులు. బీసీఐ అధ్యక్ష పదవిలో పదేళ్లుగా నిరాఘాటంగా కొనసాగుతున్న వారు. రెండేళ్ల క్రితం బిహార్ నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. జస్టిస్ సూర్యకాంత్ పరువును కాపాడే లక్ష్యంతో మానన్‌కుమార్ మిశ్రా ఈ వినూత్న ఉత్తర్వులు ఇచ్చారన్న ఆరోపణలున్నాయి. ఈ ఉత్తర్వులు రాగానే, సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్‌తో సహా, దేశంలోని ప్రజాస్వామికవాదులంతా మానన్‌కుమార్ మిశ్రా నిర్ణయం మీద తీవ్రంగా స్పందించారు. నిరసనలు పెరగటంతో బీసీఐ తన ఉత్తర్వుల్ని ఉపసంహరించుకుంది. అయినప్పటికీ ఆ వివాదం ముగియకుండా మరికొన్ని ఆసక్తికర మలుపులు తిరిగింది. నల్సార్ యూనివర్సిటీ పూర్వవిద్యార్థులు మిహిరా సూద్, అభిషేక్ తివారీ బీసీఐ తీరుపైన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సీనియర్ అడ్వకేట్ పరమేశ్వర్ విద్యార్థుల కేసును వాదించారు. ఈ కేసు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనానికే వెళ్లింది. ఇక్కడే ఈ కేసు కొత్త మలుపు తిరిగింది.

ఇది నల్సార్ యూనివర్సిటీ కేసు అని చాలా మంది అనుకుంటున్నారు. కానీ, ఈ కేసు అసలు సుప్రీంకోర్టులోనే ఆరంభం అయ్యి, తిరిగి సుప్రీంకోర్టుకే వచ్చింది. ఈ ఏడాది మేలో ఒక కేసు విషయమై సుప్రీంకోర్టుకు వచ్చిన సమాచార హక్కు కార్యకర్తలను సీజేఐ 'బొద్దింక'లంటూ కసురుకున్నారు. ఆ విసుర్లనే ఆత్మగౌరవంగా భావించి, బొద్దింకల ఉద్యమం మొదలయ్యింది. నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా, కాక్రోచ్ జనతా పార్టీ మద్దతుతో, యువతరం ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిరసనలు చేపట్టింది. నిరసనకారుల మీద లాఠీలతో విరుచుకుపడితే ఈ ఉద్యమం ఆగిపోతుందని కేంద్ర ప్రభుత్వం భావించింది. విద్యార్థుల మీద తీవ్రంగా లాఠీచార్జి జరిగింది. కానీ, లాఠీ కర్రకు మేకులు దించి కొట్టారు! సంప్రదాయ నిర్వచనం ప్రకారం అది లాఠీచార్జి కాదు; మేకులు దించడం. ఆపైన తుపాకుల్లో పెల్లెట్లు పెట్టి కాల్పులు జరిపారు.

నిజానికి ఇలాంటి దురంతాలు జరిగినప్పుడు భారత ఉన్నత న్యాయస్థానం సుమోటోగా స్పందించవచ్చు. అలా జరగలేదు. పైగా, పోలీసుల వ్యవహార శైలి మీద స్పందించాలని కొందరు అడ్వకేట్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించి లాఠీచార్జికి సంబంధించిన వీడియోలను పరిశీలించమన్నప్పుడు సీజేఐ అసహనాన్ని వ్యక్తం చేశారు. తన సమయాన్ని వృథా చేయవద్దని మందలించారు. ఈ వార్త వైరల్ అయ్యింది. జెన్‌జీకి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి దానికి ముందున్న తరాలు జెన్ వై, జెన్ ఎక్స్ కూడా నిరసనలకు మద్దతుగా వచ్చాయి. కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించక తప్పలేదు. 'ఉన్నత న్యాయమూర్తులకు పదవీ విరమణానంతరం నామినేటెడ్ పదవులు ఇవ్వరాదు' అన్న డిమాండును బొద్దింకల ఉద్యమం ముందుకు తెచ్చింది. ఎవరిని ఉద్దేశించి ఈ డిమాండు పుట్టిందో తెలియనివారుండరు. ఇన్ని మెలికలు తిరిగిన నల్సార్ కేసు చివరకు అదే సీజేఐ ధర్మాసనానికే వచ్చింది. గతంలో రెండుసార్లు జరిగిన పొరపాట్లను జస్టిస్ సూర్యకాంత్ ఈసారి చేయదలచుకోలేదు. విద్యార్థులకూ తనకూ మధ్య జరుగుతున్న వ్యవహారంలో తలదూర్చడానికి బీసీఐ ఎవరు? అని గట్టిగా అడిగారు. మానన్‌కుమార్ మిశ్రాకు పెద్ద షాకిచ్చారు. అంతేకాదు, నిరసన వ్యక్తం చేసే ప్రజాస్వామిక హక్కు విద్యార్థులకు ఉందని గట్టిగా సమర్థించారు. తాను కూడా కాలేజీ రోజుల్లో నిరసనల్లో పాల్గొనేవాడినని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు అంతిమ తీర్పులో-- అడ్వకేట్లు కాకముందు విద్యార్థుల వ్యవహారాల్లో తలదూర్చే అధికారం బీసీఐకు లేదని తీర్పు ప్రకటించారు.

మానన్‌కుమార్ మిశ్రాకే కాదు; బొద్దింకల నిరసనోద్యమం విషయంలో ఢిల్లీ పెద్దల మెప్పు కోసం దిగజారుడు పనులు చేసిన వారందరికీ నల్సార్ లా విద్యార్థుల నిరసన కేసుపై వచ్చిన ఈ తీర్పు ఒక చెంపపెట్టు లాంటిది!

అంతరిక్షం అందరిదీ.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి

అంతరిక్ష రంగంలో భారత్ వైఖరిని మరోసారి స్పష్టం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. సురక్షితమైన, భద్రమైన, సుస్థిరమైన అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు ఇస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా అంతరిక్ష కార్యకలాపాలు కొనసాగాలని పేర్కొన్నారు. పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌ను గురువారం వర్చువల్‌గా ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. అంతరిక్షం అందించే అవకాశాలకు హద్దులు లేవని, అయితే దానిపై మనందరి బాధ్యత ఉమ్మడిదేనని మోదీ పేర్కొన్నారు. భారత్ తదుపరి తరం అంతరిక్ష పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాల్లో ఫ్రాన్స్‌తో పాటు ఇతర దేశాలు భాగస్వాములు కావాలని మోదీ ఆహ్వానించారు. 'శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది. వాతావరణ పరిస్థితుల అంచనా నుంచి పంటలు, సముద్రాలు, ప్రజల జీవనానికి సంబంధించిన అనేక అంశాల్లో అంతరిక్ష విజ్ఞానం కీలకంగా మారింది. అంతరిక్ష రంగంలో అవకాశాలు అపారమని, అదే సమయంలో బాధ్యత కూడా అందరిదే. కక్ష్యల్లో ఉపగ్రహాల సంఖ్య పెరుగుతున్న వేళ, సాంకేతికత మరింత శక్తిమంతంగా మారుతున్న సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. భారత్ అంతరిక్ష విధానం 'వసుధైవ కుటుంబకం' అనే భావనపై ఆధారపడి ఉంది. 'వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్' అనే స్ఫూర్తి ఇక భూగ్రహాన్ని దాటి అంతరిక్షానికి కూడా విస్తరించాలి. అంతరిక్షంలో లభించే శాస్త్రీయ సమాచారాన్ని పారదర్శకత, సమగ్రతతో మానవాళి ఉమ్మడి ప్రయోజనాలకు వినియోగించాలి' అని ప్రధాని మోదీ సూచించారు.



రైతుల నుంచి మత్స్యకారుల వరకు ఇస్రో సేవలు

భారత్ అంతరిక్ష ప్రయాణానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కేంద్రబిందువుగా ఉందని ప్రధాని తెలిపారు. అత్యుత్తమ సాంకేతిక సామర్థ్యంతో పాటు తక్కువ వ్యయంతో విజయవంతమైన మిషన్లను నిర్వహిస్తూ ఇస్రో ప్రపంచ ప్రశంసలు అందుకుందని పేర్కొన్నారు. ఇస్రో సాంకేతికతలు కేవలం అంతరిక్ష పరిశోధనలకే పరిమితం కాలేదని అన్నారు. రైతులకు వ్యవసాయ సమాచారం, మత్స్యకారులకు సముద్ర సంబంధిత సమాచారం, వాతావరణ అంచనాలు, విపత్తు నిర్వహణ, నావిగేషన్ వంటి అనేక రంగాలకు అవి ఉపయోగపడుతున్నాయని వివరించారు. భారత రాకెట్ల ద్వారా ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 430కుపైగా ఉపగ్రహాలు అంతరిక్షంలోకి వెళ్లాయని ప్రధాని తెలిపారు. ఇస్రో సాంకేతికతలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు భారత్‌కే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తున్నాయని చెప్పారు.

2035లో భారతీయ అంతరిక్ష కేంద్రం

2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని మోదీ తెలిపారు. 2040 నాటికి భారతీయుడిని చంద్రుడిపైకి పంపాలని ప్రణాళిక రూపొందించుకున్నట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించే పురోగతి ప్రయోజనాలు మానవాళి మొత్తానికి చేరాలన్నదే తమ మార్గదర్శక సూత్రమని ప్రధాని స్పష్టం చేశారు. భారత్ అంతరిక్ష విజయాలను ప్రస్తావించారు ప్రధాని మోదీ. చంద్రయాన్-3 మిషన్? ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీప ప్రాంతంలో సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్? నిలిచిందని తెలిపారు. సూర్యుడిపై అధ్యయనం కోసం చేపట్టిన ఆదిత్య-ఎల్1 మిషన్ సూర్యుడి రహస్యాలను ఛేదించే దిశగా కీలక సమాచారాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. గతేడాది ఓ భారతీయ వ్యోమగామి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించారని గుర్తుచేశారు.

ప్రైవేట్ రంగానికీ పెద్దపీట

ఇస్రోతో పాటు దేశంలోని ప్రైవేట్ అంతరిక్ష రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని మోదీ అన్నారు. వ్యాపార సంస్థల ఉత్సాహం, ఇస్రో సాంకేతిక నైపుణ్యంతో కలుస్తుండటంతో భారత అంతరిక్ష రంగంలో కొత్త శక్తి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇస్రోకు ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న విశ్వాసం వెనుక తరతరాల భారతీయ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల కఠోర శ్రమ ఉందని ప్రధాని కొనియాడారు. ఒక్కో మిషన్ విజయంతో వారు ఇస్రోకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. భారత్ అంతరిక్ష కార్యక్రమం ప్రారంభమైన 1960ల నుంచే ఫ్రాన్స్ విశ్వసనీయ భాగస్వామిగా ఉందని మోదీ తెలిపారు. భూ పరిశీలన నుంచి ఆధునిక సాంకేతికతల వరకు ఇరు దేశాల సహకారం విస్తరించిందన్నారు. శాస్త్రీయ నైపుణ్యాన్ని మానవాళి ప్రయోజనాలతో అనుసంధానిస్తూ భారత్, ఫ్రాన్స్ కలిసి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. భారత్ తదుపరి అంతరిక్ష ప్రయాణంలో ఫ్రాన్స్‌తో పాటు ప్రపంచ దేశాలు 'సహ ప్రయాణికులు'గా మారాలని ఆహ్వానించారు.

విజయ్ టీవీకే పార్టీకి ఈసీ అధికారిక గుర్తింపు

నటుడు నుంచి రాజకీయ నాయకుడిగా మారిన తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ ఎన్నికల సంఘం కీలక గుర్తింపు ఇచ్చింది. ఆయన నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)ను తమిళనాడు, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల్లో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా ఈసీ గుర్తించింది. అంతేకాదు, పార్టీకి 'విజిల్' ఎన్నికల గుర్తును కేటాయించింది. ఈ పరిణామంపై సీఎం విజయ్? హర్షం వ్యక్తం చేశారు. పార్టీకి అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీవీకే రాజకీయ ప్రస్థానంలో ఇది కీలక మైలురాయిగా అభివర్ణించారు. రెండేళ్ల క్రితం ప్రారంభమైన టీవీకే, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలను విజయ్ ప్రస్తావించారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ ఎదుగుదలను అపూర్వ అద్భుతంగా అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు రావడం ద్వారా టీవీకేను అతిపెద్ద పార్టీగా ప్రజలు నిలబెట్టారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును గౌరవిస్తూ, ప్రజాస్వామ్య శక్తుల సహకారంతో నిజాయితీ, అవినీతి రహిత పాలన అందించేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో తమపై ప్రజల ఉంచిన నమ్మకాన్ని నిరంతర ప్రజాసేవ ద్వారా నిలబెట్టుకుంటాని తెలిపారు.

'లౌకిక సామాజిక న్యాయమే మార్గం'

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తరించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే పాలన అందించడమే తమ లక్ష్యమని విజయ్? పేర్కొన్నారు. పారదర్శక పాలన, జవాబుదారీతనానికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా



సంక్షేమం తమ ప్రభుత్వ విధానాల్లో కీలకంగా ఉంటాయని స్పష్టం చేశారు. టీవీకే రాజకీయ సిద్ధాంత మార్గంలో లౌకిక సామాజిక న్యాయంకు ప్రాధాన్యత ఉంటుందని విజయ్? తెలిపారు. ఈ లక్ష్యంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తామని చెప్పారు. పార్టీ తొలి ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా పనిచేసిన తమిళ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ప్రచార నిర్వాహకులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

2024లో పార్టీని ప్రారంభించారు విజయ్. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీవీకేకు విజిల్? గుర్తు ఈసీ కేటాయించింది. ఇప్పుడు ఎన్నికల్లో సాధించిన ఘన విజయంతో అదే గుర్తును శాశ్వతంగా ఖరారు చేసింది. దీంతో ఇకపై జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఇదే గుర్తుపై టీవీకే పోటీ చేసే అవకాశం లభించింది. తమిళనాడు ఇప్పటికే డీఎంకే , ఏఐఏడీంకే, సీపీఐ, వీసీకే, డీఎండీకే వంటి పార్టీలు అధికారిక గుర్తింపు పొందాయి. తాజాగా విజయ్? పార్టీ టీవీకే కూడా ఆ వాటి సరసన చేరింది. దీంతో రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల సంఖ్య ఏడుకు చేరింది.

విజయ్ నాయకత్వంలో కూటమి

ఇదిలా ఉండగా బుధవారం టీవీకే నేతృత్వంలో కొత్త కూటమి ఆవిర్భవించింది. దీనికి "సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్"అని పేరు పెట్టారు. చెన్నైలోని పనైయూర్‌లో ఉన్న టీవీకే ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన రెండో కూటమి సమన్వయ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. లౌకికవాదం, సామాజిక న్యాయం, తమిళనాడు హక్కుల పరిరక్షణ లక్ష్యాలుగా ఈ కూటమి పనిచేస్తుందని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ తెలిపారు. రానున్న ఉప ఎన్నికల్లో కొత్త కూటమి పేరుతో ఉమ్మడిగా పోటీ చేస్తామని ప్రకటించారు. టీవీకే వ్యవస్థాపకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కాంగ్రెస్, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) నాయకులు హాజరయ్యారు. కొత్త కూటమిలో టీవీకేతో పాటు కాంగ్రెస్, వీసీకే, ఎండీఎంకే, ఐయూఎంఎల్ ఉన్నాయి. కూటమి భవిష్యత్ సంస్థాగత నిర్మాణం, ఉమ్మడి కార్యక్రమం, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయ వ్యవస్థ వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.

ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు

ఈ వారాంతంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు దేశ రాజధాని న్యూఢిల్లీ సర్వ సన్నద్ధమైంది. ఈ కీలక కార్యక్రమానికి భారత్ సిద్ధంగా ఉందని, ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ప్రకటించారు. సెప్టెంబర్ 12-13 తేదీల్లో జరిగే ఈ 18వ బ్రిక్స్ సదస్సు కోసం ఢిల్లీలోని భారత్ మండపం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ మేరకు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. ప్రపంచ నేతలకు స్వాగతం పలికేందుకు సిద్ధమైన భారత్ మండపం వీడియోను షేర్ చేస్తూ, "బ్రిక్స్ 2026కు సర్వం సిద్ధం!" అని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా, ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ సహా పలువురు సభ్య, భాగస్వామ్య, ఆహ్వానిత దేశాల నేతలు ఢిల్లీకి రానున్నారు. 2026 సంవత్సరానికి బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్షత వహిస్తోంది. 'సుస్థిరత, ఆవిష్కరణ, సహకారం, పునరుత్థానం కోసం నిర్మాణం' అనే థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తోంది. "మానవత్వానికే ప్రథమ ప్రాధాన్యం" అనే ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా ఈ థీమ్‌ను ఎంచుకున్నారు. అంతర్గత సహకారాన్ని బలోపేతం చేసుకోవడంతో పాటు, పరస్పర ప్రాధాన్యత ఉన్న ప్రపంచ, ప్రాంతీయ అంశాలపై నేతలు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు, ఇతర ఏజెన్సీలతో కలిసి రాజధానిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దాదాపు 15,000 మంది పోలీస్ సిబ్బంది, 200 కంపెనీల పారామిలటరీ బలగాలను మోహరించారు. వీవీఐపీల రాకపోకల కారణంగా పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ప్రజలకు ముందుగానే సూచనలు జారీ చేశారు. భారత్ బ్రిక్స్ కూటమికి వ్యవస్థాపక సభ్యదేశం. 2012, 2016, 2021లో కూడా భారత్ అధ్యక్షత వహించింది. ఇప్పుడు నాలుగోసారి ఈ బాధ్యతను



స్వీకరించింది. 2026తో బ్రిక్స్ కూటమి ఏర్పడి 20 ఏళ్లు పూర్తి కావడం మరో విశేషం. ఈ ఏడాది జనవరి 1న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి భారత్ దాదాపు 350కి పైగా సమావేశాలు, ఉన్నత స్థాయి కార్యక్రమాలను నిర్వహించి కూటమి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేసిందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం



చైనాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. కింగ్‌డావో బీహై షిప్‌యార్డ్‌లో మరమ్మతుల నిమిత్తం నిలిపి ఉంచిన ఒక కార్గో నౌకలో భారీగా మంటలు చెలరేగాయి. ఈ విషాద ఘటనలో సుమారు 20 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు. లైబీరియా జెండాతో ఉన్న 'ఓషన్ మెలోడీ' అనే కార్గో నౌకను మరమ్మతుల కోసం షిప్‌యార్డ్‌కు తీసుకువచ్చారు. పనులు జరుగుతున్న క్రమంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. ప్రమాదం సంభవించిన సమయంలో నౌకలో మొత్తం 42 మంది సిబ్బంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదంపై చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, ప్రమాదానికి గల కారణాలపై తక్షణమే దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నౌకలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రధాని లీ కియాంగ్ స్పష్టం చేశారు. చైనా స్టేట్ షిప్‌బిల్డింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడిచే కింగ్‌డావో బీహై షిప్‌యార్డ్, ఆ దేశంలోని అతిపెద్ద నౌకా నిర్మాణ, మరమ్మతు కేంద్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది.

18 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగం



సోషల్ మీడియా, ఇతర డిజిటల్ వేదికలను వినియోగించే పిల్లల భద్రతకు మరింత పటిష్ఠమైన రక్షణ వ్యవస్థ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. 18 ఏళ్లలోపు పిల్లలతో డిజిటల్ ప్లాట్?ఫామ్?లు నేరుగా ఒప్పందాలు చేసుకోకుండా తగిన నియంత్రణలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణకు అంగీకరించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం, కేంద్రం, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేసింది. భారత్‌లో కొన్ని రక్షణ చర్యలు అవసరమని విచారణ సందర్భంగా ధర్మాసనం మౌఖికంగా వ్యాఖ్యానించింది.

'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు ఈ పిటిషన్?ను దాఖలు చేసింది. సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది హెచ్?ఎస్? ఫూల్కా వాదనలు వినిపించారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల వయసు నిబంధనలు, భారత చట్టాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పిటిషన్?లో ప్రధానంగా ప్రస్తావించారు. ఫేస్‌బుక్, స్నాప్‌చాట్ వంటి కొన్ని వేదికలు 13 ఏళ్ల వయసు నుంచే ఖాతాలు తెరవడానికి అవకాశం కల్పిస్తున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. భారత చట్టాల ప్రకారం 18 ఏళ్లలోపు వారంతా మైనర్లుగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో పిల్లలు డిజిటల్ వేదికలపైకి ప్రవేశించినప్పుడు వారి వయసును సక్రమంగా నిర్ధారించడం, వారి వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడం, ప్రమాదకర కంటెంట్ నుంచి వారిని కాపాడటం వంటి అంశాలపై స్పష్టమైన నియమాలు అవసరమని పిటిషన్ పేర్కొంది.

సీఎస్ఏఎం కట్టడికి మరింత పటిష్ఠ చర్యలు

చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేటివ్ అండ్ అబ్యూజ్ మెటీరియల్ (జూజూవీ)కు సంబంధించి దేశంలో కఠినమైన శిక్షా నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని సమర్థంగా అమలు చేయడంలో డిజిటల్ వేదికలు విఫలమవుతున్నాయని పిటిషన్‌లో ఆరోపించారు. పిల్లలకు సంబంధించిన అభ్యంతరకర కంటెంట్‌ను గుర్తించి తొలగించేందుకు ఆటోమేటెడ్ కంటెంట్ ఫిల్టరింగ్ వ్యవస్థలను విస్తృతంగా వినియోగించాలని, అలాగే వినియోగదారుల వయసును నిర్ధారించే సమర్థమైన విధానం ఉండాలని కోరారు.

తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి చేయాలని పిటిషన్

18 ఏళ్లలోపు పిల్లలతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోకుండా నిబంధనలు రూపొందించాలని పిటిషన్ కోరింది. మైనర్ డిజిటల్ సేవలను వినియోగించాల్సిన పరిస్థితి ఉంటే తల్లిదండ్రులు లేదా చట్టబద్ధ సంరక్షకుడి అనుమతి తప్పనిసరి చేయాలని సూచించింది. అలాంటి అనుమతి ఇచ్చే వ్యక్తి నిజంగా తల్లిదండ్రి లేదా చట్టబద్ధ సంరక్షకుడేనా అన్నది గుర్తింపు ధ్రువీకరణ లేదా ఈ-కేవైసీ ద్వారా నిర్ధారించే విధానం ఉండాలని కోరింది. ఇందుకోసం 2021లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మధ్యవర్తిత్వ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమాల్లో మార్పులు చేయాలని లేదా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

బాలల కిడ్నాప్ కేసుల దర్యాప్తుకు దేశవ్యాప్తంగా ఒకే విధానం

అలాగే పిల్లల కిడ్నాప్?, అపహరణ కేసుల దర్యాప్తుపై దాఖలైన మరో ప్రజాప్రయోజన వ్యాజ్యంపైనా సుప్రీంకోర్టు స్పందించింది. ఇలాంటి కేసుల దర్యాప్తు కోసం దేశవ్యాప్తంగా ఒకే విధమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్?పై కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది. న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. అడ్వొకేట్ ఆన్ రికార్డ్ అశ్వని కుమార్ దూబే ద్వారా పిటిషన్ సమర్పించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిల్లలు కనిపించకుండా పోయినప్పుడు, కిడ్నాప్ లేదా అపహరణకు గురైనప్పుడు పోలీసులు వెంటనే స్పందించేలా ప్రత్యేక విధానం రూపొందించాలని పిటిషన్ కోరింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఒకే తరహా స్టాండర్డ్ ప్రశ్నావళి, ప్రత్యేక దర్యాప్తు విధానాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేసింది. కిడ్నాప్, అపహరణ కేసుల దర్యాప్తును కనీసం ఏసీపీ లేదా ఎస్‌హెచ్‌వో స్థాయి అధికారి పర్యవేక్షించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. కేసుల దర్యాప్తును నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసేలా వ్యవస్థ ఉండాలని పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తులో జాప్యం జరిగితే అపహరణకు గురైన చిన్నారులను సురక్షితంగా గుర్తించి తిరిగి తీసుకురావడంలో అవకాశాలు తగ్గుతాయని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయంలో పిల్లలు అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, బలవంతపు శ్రమ, అక్రమ దత్తత వంటి ప్రమాదాలకు గురయ్యే ముప్పు పెరుగుతుందని తెలిపారు. కిడ్నాప్, అపహరణ కేసుల వేగవంతమైన విచారణ కోసం ఎంపీలు, ఎమ్మెల్యేల కేసుల విచారణకు ఉన్న ప్రత్యేక కోర్టుల తరహాలో ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలని పిటిషన్ కోరింది. ఇలాంటి కేసులను ఏడాదిలోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ఐలమ్మ ఆదర్శంతో భూ పోరాటాలు ఉధృతం చేద్దాం





-- సిపిఎం నేత కె.సత్య పిలుపు

భద్రాది కొత్తగూడెం : సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40 వర్ధంతి వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ అని, ఐలమ్మ నిర్వహించిన పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని, విసునూరు దేశ్ ముఖ్ ఆనాటి పాలకులకు వ్యతిరేకంగా దోపిడీ నశించాలని ,భూమి పంచాలని ,అందరికీ సమాన హక్కులు కల్పించాలని, ఉద్యమించిన ఐలమ్మ స్ఫూర్తితో భూపోరటాలను ఉధృతం చేయాలని సిపిఎం పాల్వంచ పట్టణ కార్యదర్శి వర్గ కే సత్య అన్నారు. సభలో కె సత్య మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కామ్రేడ్ ఐలమ్మ చూపిన తెగువ ధైర్యం ఆనాటి పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. నైజాం సర్కార్ తన భూమిలో పంటను బలవంతంగా ఎత్తుకెళుతున్న తీరుకు నిరసనగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ అండతో తన పంటను కాపాడుకోవడానికి ఐలమ్మ చేసిన పోరాటం వలన పోరాటంలో పాల్గొనే ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చిందని అన్నారు. తనను తన కుటుంబాన్ని నైజాం మూకలు చిత్రహింసలకు గురిచేసినపట్టికి , ఏ మాత్రం భయపడకుండా తెగించి పోరాటం చేసిందని అన్నారు. ఐలమ్మ తన పంట కోసం సాగించిన పోరాటం మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎంతోమంది కౌలు రైతులు, పేద రైతులు తమ పంటను రక్షించుకోవడానికి నైజాం నవాబు అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటంలోకి వచ్చారని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితమే నేడు ఏ పాలక ప్రభుత్వాలు వచ్చినా భూ ఎజెండాను ముందుకు తీసుకొస్తున్నారని ఇది కమ్యూనిస్టుల విజయమని కొనియాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె విమర్శించారు. పేదల ఓట్లతో గెలిచిన వారు, తిరిగి వారిని విమర్శిస్తే ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు భూ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టాన్ కమిటి సభ్యులు బి కాంతి బి మాధవి శాఖ కార్యదర్శి బి సత్యమ్మ ఇందిర అరుణ లక్ష్మీ కుమారి పద్మ పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించాలి



సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

హైదరాబాద్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్స్, హుక్కా సెంటర్ల యజమానులతో సైబరాబాద్ సీపీ కార్యాలయ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, వ్యాపార సంస్థల యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ, వ్యాపార సంస్థలు చట్టబద్ధంగా, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ తమ కార్యకలాపాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి వ్యాపార సంస్థకు అవసరమైన అన్ని అనుమతులు, లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఫైర్ డిపార్ట్‌మెంట్ ఎన్ఓసీ, సీఏంసీ ఎన్ఓసీ, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎన్ఓసీ, టౌన్ ప్లానింగ్ ఎన్ఓసీ తదితర అవసరమైన అనుమతులను పొందాలని సూచించారు. సిపిపిఎంఎస్ పోర్టల్ ద్వారా జారీ చేసిన లైసెన్సుల గడువు ముగిసిన వెంటనే వాటిని సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో లైసెన్సులు పొందిన సంస్థల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, పెద్ద సంఖ్యలో హోటల్స్, రెస్టారెంట్లు, పబ్స్ తదితర వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీపీ తెలిపారు. కొన్ని సంస్థలు సరైన లైసెన్సులు లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. చెల్లుబాటు అయ్యే లైసెన్సులు, అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో వ్యాపార యజమానులు తమ సమస్యలను సీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వివిధ శాఖలకు సంబంధించిన లైసెన్సులు, అనుమతుల సమయాలు వేర్వేరుగా ఉండటం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, నిబంధనలకు



లోబడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను సూచించారు.పబ్స్, బార్లు తదితర సంస్థల్లో అనుమతించిన సమయం ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యకలాపాలు కొనసాగించరాదని సీపీ స్పష్టం చేశారు. నిర్ణీత సమయాలను ఖచ్చితంగా పాటించాలని, సమయం ముగిసిన తర్వాత మద్యం విక్రయాలు లేదా ఇతర కార్యకలాపాలు నిర్వహించడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడరాదని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో బార్ అండ్ రెస్టారెంట్లు లోకి మైనర్లు ను అనుమతించవద్దని సూచించారు. వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి సరైన ఆధార్ ధృవీకరణ, గుర్తింపు పత్రాలు, వయస్సు నిర్ధారణకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఉండేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. మైనర్లను నిబంధనలకు విరుద్ధంగా పనిలోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. హోటల్స్, పబ్స్, రెస్టారెంట్లలో వినియోగదారుల ప్రవర్తనపై కూడా యాజమాన్యాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీ సూచించారు. ఎవరైనా రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులు లేదా ఇతర ప్రముఖుల బంధువులమని చెప్పుకుని సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినా, నిబంధనలు ఉల్లంఘించినా వారికి ఎలాంటి ప్రత్యేక మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. చట్టం అందరికీ సమానమేనని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బార్లు, పబ్స్‌లలో గ్యాంగ్‌ల మధ్య గొడవలు, ఘర్షణలు జరిగే పరిస్థితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని సీపీ సూచించారు. ఇటువంటి ఘటనలు ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు శాంతిభద్రతల సమస్యలకు దారితీస్తాయని తెలిపారు. మాదకద్రవ్యాలు, ఇతర నిషేధిత పదార్థాల వినియోగం, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు వ్యాపార సంస్థల యాజమాన్యాలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. తెలంగాణలో



హుక్కా కార్యకలాపాలు నిషేధించబడిన నేపథ్యంలో, ఎట్టి పరిస్థితుల్లోనూ హుక్కా సెంటర్లను నిర్వహించరాదని సీపీ స్పష్టం చేశారు. జ్యూయా చట్టంలోని నిబంధనలను ఉల్లంఘిస్తూ హుక్కా కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం ఉల్లంఘనలకు పాల్పడితే గరిష్టంగా 7 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ. 2 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. సైబరాబాద్ పోలీసుల లక్ష్యం వ్యాపారాలను అడ్డుకోవడం కాదని, చట్టబద్ధంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు నిర్వహించే వారికి సైబరాబాద్ పోలీసులు పూర్తి సహకారం అందిస్తారని సీపీ తెలిపారు. అయితే చట్టాలు, నిబంధనలు ఉల్లంఘిస్తూ వ్యాపారాలు నిర్వహించే సంస్థలపై మాత్రం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. హోటల్స్, రెస్టారెంట్లు, పబ్స్ తదితర సంస్థల యజమానులు పోలీసులకు సహకరిస్తూ నిర్ణీత సమయాలు, లైసెన్సింగ్ నిబంధనలు, సిబ్బంది వయస్సు ధృవీకరణ, మాదకద్రవ్యాల నియంత్రణ, ప్రజా భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్ సూచించారు. ఈ సమావేశంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్, శేరిలింగంపల్లి డీసీపీ సీ.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సైబరాబాద్ కమిషనరేట్‌లో కాళోజీ జయంతి

శేరిలింగంపల్లి , తెలంగాణ భాష, యాస, సంస్కృతికి విశేష సేవలందించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ యం. రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ సాహితీ, సామాజిక సేవలను అధికారులు, పోలీసు సిబ్బంది స్మరించుకున్నారు. ప్రజల భాషలోనే ప్రజల సమస్యలను తన రచనల్లో ప్రతిబింబించిన కాళోజీ.. తెలంగాణ ప్రజల జీవన విధానం, కష్టాలు, ఆకాంక్షలకు తన కలంతో గొంతుకగా నిలిచారని సీపీ రమేష్ పేర్కొన్నారు. సామాజిక రుగ్మతలు, అన్యాయాలు, అసమానతలపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. తెలంగాణ భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కాళోజీ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ యాసను, ప్రజల నుడికారాన్ని సాహిత్యంలో గౌరవప్రదంగా నిలిపిన ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అర్థం చేసుకుని, వాటిపై స్పందించే తత్వం కాళోజీ నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజలతో మరింత సన్నిహితంగా పనిచేస్తూ వారి సమస్యలకు పరిష్కారం చూపే క్రమంలో ప్రజా భాష, ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సైబరాబాద్ కమిషనరేట్‌కు



చెందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొని కాళోజీకి ఘనంగా నివాళులర్పించారు.

కాంగ్రెస్ గజ్వేల్ ఇంచార్జి నర్సారెడ్డిని పరామర్శించిన నాగిరెడ్డి



కూకట్పల్లి : గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తూంకుంట నర్సారెడ్డి మొన్న గజ్వేల్ నియోజకవర్గం లో బి.ఆర్.ఎస్ గుండాల చేతిలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెలుసుకున్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి ముందుగా నిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్య నారాయణని కలసి వారి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తూముకుంట నర్సారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవ రావు, చందిరి కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ ముదిరాజ్, మహేష్ లు పాల్గొన్నారు.

వెయ్యి రోజులు గడిచినా హామీలు అమలు కాలేదు... ప్రతి ఇంటికీ బాకీ కార్డు

మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.



కూకట్‌పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ప్రభుత్వం ప్రజలకు బా కిపడ్డ కార్డులను రిక్షా పుల్లర్స్ కాలనీ లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బాకీ కార్డులను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 100 రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి అధికారాన్ని అప్పగించారని అన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి సుమారు వెయ్యి రోజులు గడుస్తున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. మహిళలకు, రైతులకు, యువతకు, నిరుద్యోగులకు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే ప్రతి ఇంటికి వెళ్లి 'బాకీ కార్డులు' అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, ఆంజనేయులు ప్రవీణ్ ,విక్రమ్,కిరణ్,రవి,శానప్ప,రాజు,శేఖర్,యాదగిరి,ఆనంద్, వెంకన్న,జగదీష్,చందు, రామ్మూర్తి, శైలజ, కుమార్, నగేష్,సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నేత మర్యాద అశోక్ జన్మదిన వేడుకలు

కూకట్పల్లి



కూకట్పల్లికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాద అశోక్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మర్యాద అశోక్ జన్మదిన సందర్భంగా పలువురు నాయకులు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. తులసిరావు, బసవేశ్వర, సిద్ధిరామిరెడ్డి, అంజయ్య, చైతన్య యాదవ్, బొట్టు విష్ణు మహేష్ ,పవన్ నరసింహ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

వాంబే కాలనీ సొసైటీ ప్రమాణ స్వీకారం



కూకట్పల్లి : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని వాంబే కాలనీ సొసైటీ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన కన్నప్ప రాజు ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని శాలువతో సత్కరించి రాజుకి వారి బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, మహిళా నాయకురాలు త్రివేణి, ఈసీ కమిషన్ సభ్యులు, కాలనీ వాసులు, టీం ఈ ఎస్ ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

రష్యా నుంచి 105 విమానాలు కొనుగోలు చేయనున్న ఇండియా.. బ్రిక్స్ సదస్సులో ఒప్పందం కుదిరేనా?



రష్యా-ఇండియా మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు ఎప్పటినుంచో బలంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి ఇండియా విమానాలు కొంటూ వస్తోంది. తాజాగా మరిన్ని విమానాల్ని రష్యా నుంచి కొనేందుకు ఇండియా సిద్ధమైంది. 105 వరకు ప్రాంతీయ, పౌర రవాణా విమానాల్ని రష్యా నుంచి ఇండియా కొనుగోలు చేయనుంది. ఈ మేరకు ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయి. శనివారం నుంచి ప్రారంభ కానున్న బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఇండియా-రష్యా మధ్య ఈ అంశంపై ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. రష్యాకు చెందిన యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్స్ ఇండస్ట్రీ లిమిటెడ్-114-300 సంస్థకు చెందిన ప్రాంతీయ, ప్యాసింజర్ విమానాల్నిఇండియాలోని వివిధ సంస్థలు కొనుగోలు చేయనున్నాయి. ఈ అంశంపై సంస్థ సీఈవో వాదిమ్ బదేకా మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఇండియన్ కంపెనీలతో చర్చలు జరిగాయని, అనేక ఒప్పందాలు జరిగాయని వెల్లడించారు. ఇండియన్ కంపెనీలైన పినాకిల్ ఎయిర్ సంస్థ 50 విమానాల్ని, ఎయిర్ కేరళ సంస్థ 20 విమానాల్ని కొనుగోలు చేయనుండగా.. మరో సంస్థ మిగతా 35 విమానాల్ని కొనుగోలు చేయనుంది. ఈ మేరకు సంస్థల మధ్య ఎంఓయూ కుదుర్చుకోనున్నాయి. అలాగే, ఆరు విమానాలకు సంబంధించి ఫ్లెమింగో ఏరోస్పేస్ సంస్థ జనవరిలో ఒప్పందం కుదుర్చుకుంది. మరోవైపు.. ఇండియాలో విమానాల తయారీ అంశాన్ని కూడా రష్యా పరిశీలిస్తున్నట్లు సమాచారం. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థతో యూపీసీ ఈ అంశంలో ఒప్పందం కుదుర్చుకుంది. ఇది అమలైతే.. రెండు సంస్థలు కలిసి ఇండియాలోనే సంయుక్తంగా విమానాల్ని తయారు చేస్తాయి.

బ్యాంక్ ఖాతాదారులకు అలర్ట్.. వరుస సెలవులు!

దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారుల కు సెప్టెంబర్ 11 నుంచి వరుసగా మూడునాలుగు రోజులపాటు బ్యాంకు సేవల కు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునివ్వడం, దానికి వరుస సెలవులు జత కలవడమే ఇందుకు కారణం. దాంతో ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలు ఉన్నవారు ముందుగానే తమ పనులను పూర్తి చేసుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి.పండుగ ఆఫర్లను అన్వేషించండి వివరాల్లోకి వెళ్తే.. తమ ప్రధాన డిమాండ్ల సాధన కోసం యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 11 శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె చేపట్టనుంది. ఆ తర్వాత రోజు సెప్టెంబర్ 12 రెండో శనివారం, సెప్టెంబర్ 13 ఆదివారం సాధారణ సెలవులు. ఇక సెప్టెంబర్ 14 సోమవారం వినాయక చవితి పండుగ సందర్భంగా పలు రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ప్రకటించారు. దాంతో శుక్రవారం నుంచి సోమవారం వరకు వరుసగా నాలుగు రోజులు బ్యాంకులు మూతపడనున్నాయి.

జియో మెగా ప్లాన్

ఆకాశంలోకి 1600 ఉపగ్రహాలు!

రిలయన్స్ జియో తన ప్రతిపాదిత 1,600 ఉపగ్రహాల శాటిలైట్ ఇంటర్నెట్ కాన్స్టెలేషన్‌ను భూమికి సమీపంలోని.. లో ఎర్త్ ఆర్బిట్ లో ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ ఉపగ్రహాలను భూమికి సుమారు 650 కిలోమీటర్ల ఎత్తులో ప్రవేశపెట్టాలని జియో ప్రతిపాదించింది.

రిలయన్స్ జియో శ్రీకారం చుట్టిన ఈ ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతి లభించినప్పటికీ, కాన్స్టెలేషన్‌కు సంబంధించిన తుది ప్రణాళిక ఇంకా IN-SPACవకు సమర్పించాల్సి ఉంది. అయితే.. జియో ఎంచుకున్న 650 కిలోమీటర్ల కక్ష్య ప్రత్యేకంగా ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే.. ప్రస్తుతం స్పేస్ఎక్స్‌కు చెందిన స్టార్‌లింక్ ఉపగ్రహాలు సుమారు 550 కిలోమీటర్ల ఎత్తులో, అమెజాన్ లియో ఉపగ్రహాలు సుమారు 630 కిలోమీటర్ల ఎత్తులో ఉన్నాయి. వీటితో పోలిస్తే జియో ఉపగ్రహాలు కొంచెం ఎక్కువ ఎత్తులో ఉండనున్నాయి. దీంతో.. తక్కువగా వినియోగిస్తున్న ఆర్బిటల్ బ్యాండ్‌లో పనిచేసే అవకాశం లభించి, భవిష్యత్తులో కక్ష్య స్థానాల సమన్వయం, స్పెక్ట్రమ్ సంబంధిత జోక్యాన్ని నిర్వహించడంలో కొంత ప్రయోజనం కలిగే అవకాశం ఉంది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక పరిశీలనను ×చీ-స్రూూజవ, ఇస్రో, కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ అధికారులు కలిసి నిర్వహించారు. సాంకేతిక క్లియరెన్స్ ఇప్పటికే లభించినట్లు ×చీ-స్రూూజవ అధికారులు వెల్లడించారు. అయితే.. ఉపగ్రహాల తుది సంఖ్య, కక్ష్యల అమరిక, ఇతర సాంకేతిక వివరాలతో కూడిన పూర్తి ప్రణాళిక ఇంకా అధికారికంగా సమర్పించాల్సి ఉంది.

జియో ప్రణాళిక ప్రకారం.. ఈ 1,600 ఉపగ్రహాల స్రాజూ కాన్స్టెలేషన్‌కు సంబంధించిన పరీక్షా ప్రయోగాలు 2027లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే భారత్‌లో శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ సేవలకు మరింత పోటీ ఏర్పడే అవకాశం ఉంది.



ముఖ్యంగా.. భూభాగంలో ఫైబర్ లేదా మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించడంలో ఇలాంటి స్రాజూ ఉపగ్రహ నెట్‌వర్క్‌లు కీలకంగా మారవచ్చు.

ఐఫోన్ లవర్స్‌కు షాక్.. భారీగా పెరిగిన పాత మోడల్స్ ధరలు

ఐఫోన్ లవర్స్‌కు యాపిల్ సంస్థ షాకిచ్చింది. బుధవారం కొత్త ఐఫోన్ విడుదల చేసిన యాపిల్.. పాత మోడళ్ల ధరలను పెంచేసింది. యాపిల్ ఎప్పటినుంచో అనుసరిస్తున్న పాత సంప్రదాయానికి ఇది విరుద్ధం. ఎందుకంటే కొత్త ఐఫోన్ విడుదలైన తర్వాత సాధారణంగా పాత ఐఫోన్ల ధరల్ని ఇండియాలో యాపిల్ తగ్గిస్తుంటుంది. కానీ, ఈసారి మాత్రం ఇందుకు భిన్నంగా కొత్త ఫోన్ రిలీజైన తర్వాత కూడా పాత ఫోన్ ధరల్ని విపరీతంగా పెంచింది. ప్రస్తుతం మార్కెట్లో ట్రెండింగ్‌లో ఉన్న ఐఫోన్ 17 ధరను సంస్థ విపరీతంగా పెంచేసింది. , సగటున రూ.17,000 వరకు ధర పెరిగింది. నిన్నటిదాకా ఐఫోన్ 17 ధర రూ.82,900గా ఉండగా, ఇప్పుడు రూ.17,000 వరకు పెంచింది. దీంతో ఈ ఫోన్ ధర ప్రస్తుతం 99,900గా ఉంది. అలాగే, ఐఫోన్ 16 ధర రూ.20,000 పెరిగింది. ఐఫోన్ 17ఈ ధర రూ.15,000 వరకు పెరిగింది. ఐఫోన్ ఎయిర్ ధరలు కూడా సగటున రూ.30,000 పెరిగింది. దీని ధర రూ.1,49,900కు చేరింది. దీంతో కొత్త ఐఫోన్ విడుదలైన తర్వాత పాత ఐఫోన్ల ధరలు తగ్గుతాయని.. ఆ తర్వాత పాత మోడల్ ఐఫోన్ కొనుక్కుందామని ఆశపడిన యాపిల్ బ్రాండ్ లవర్స్‌కు షాక్ తగిలినట్లైంది. ఇక, బుధవారం జరిగిన యాపిల్ ఈవెంట్‌లో యాపిల్ తొలి ఫోల్డబుల్ ఫోన్ ఐఫోన్ డ్యుయోతోపాటు, ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ వంటి ఫోన్లు విడుదలయ్యాయి. చిప్‌ఫ్లేషన్.. అంటే మొబైల్ ఫోన్లలో వాడే మెమొరీ చిప్స్ ధరలు పెరగడం వల్లే ఐఫోన్ల ధరలు పెరిగాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇండియాలో ఇప్పుడు లేటెస్ట్ ఐఫోన్ కొనాలంటే సగటున రూ.లక్ష వరకు చెల్లించాల్సిందే.



మహిళల ఆసియా కప్ ఫైనల్‌లో భారత్

మహిళల ఆసియా కప్ 2026 సెమీ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై 40 పరుగుల తేడాతో ఇండియా ఘన విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ ఓ మోస్తరు స్కోర్‌కే (149-6) పరిమితమైంది. భారత బ్యాటర్లలో షఫాలీ వర్మ మాత్రమే 64 పరుగులతో రాణించింది. మిగిలిన వారు ఓ మోస్తరు స్కోర్‌కే పరిమితమైయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో సుల్తానా ఖాతున్ 2 వికెట్లు తీయగా, మారుఫా అక్తర్, నహిదా అక్తర్, రబెయా ఖాన్ తలో వికెట్ పడగొట్టారు.

150 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి కేవలం 109 పరుగులకు మాత్రమే పరిమితమైంది. బంగ్లాదేశ్ బ్యాటర్లలో షోర్నా అక్తర్ 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3 వికెట్లు తీయగా, నందినీ శర్మ 2 వికెట్లు తీశారు. శ్రీ చరణి, ప్రేమ రావత్ తలో వికెట్టు పడగొట్టారు. దుబాయ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు ఎలాంటి మార్పులు చేయలేదు. గత మ్యాచ్‌లో ఆడిన జట్లనే యధాతథంగా కొనసాగించారు.

తుది జట్లు..

భారత్: షఫాలీ వర్మ, స్మృతి మంధాన, ప్రతీకా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్(సి), దీప్తి శర్మ, భారతీ ఫుల్మాలి, రిచా ఘోష్(ఇ), ప్రేమ రావత్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, నందనీ శర్మ



బంగ్లాదేశ్: దిలారా అక్తర్, జువైరియా ఫెర్దౌస్, శోభనా మోస్తరీ, నిగర్ సుల్తానా(ఇ/ఇ), షర్మిన్ అక్తర్, షోర్నా అక్తర్, ఫాహిమా ఖాతున్, నహిదా అక్తర్, రబెయా ఖాన్, సుల్తానా ఖాతున్, మారుఫా అక్తర్

స్పోర్ట్స్

పోరాటం కొనసాగిస్తా

పేసర్ మొహమ్మద్ షమీ మనోగతం

చెన్నై: భారత సీనియర్ పేస్ బౌలర్ మొహమ్మద్ షమీ తన పోరాటాన్ని వదలడం లేదు. దేశవాళీ క్రికెట్‌లో తనకు లభించిన ప్రతీ అవకాశాన్ని ఉపయోగించుకుంటూ అతను తీవ్రంగా శ్రమిస్తున్నాడు. అన్ని ఫార్మాట్‌లు ఆడుతూ మెరుగైన ప్రదర్శన కనబర్చడంతో పాటు తన ఫిట్‌నెస్‌ను కూడా చూపిస్తున్నాడు. తాజాగా ఈస్ట్ జోన్ జట్టు దులీప్ ట్రోఫీ గెలుచుకోవడంలో షమీ కూడా కీలక పాత్ర పోషించాడు. ఇప్పటికిప్పుడు ఆట నుంచి తప్పుకునే ఉద్దేశం అతనిలో కనిపించడం లేదు. ఎన్నో రకాలుగా తాను ప్రేరణ పొందుతున్నానని, భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో మెరుగైన ప్రదర్శనపై గురి పెట్టినట్లు షమీ చెప్పాడు. 'కెరీర్‌లో నేను ప్రస్తుతం ఉన్న దశలో నాకు నేనే స్ఫూర్తిని పొందడం ఎంతో అవసరం. నేను ఆటపై మరింత దృష్టి పెట్టే దిశగా ప్రేరణ పొందేందుకు ఎన్నో కారణాలు ఉన్నాయి. అలా చేయకుంటే మన ఆలోచనా ధోరణిదే తప్పు. ప్రస్తుతం ఏ స్థాయిలో ఆడుతున్నా సరే, మన దృష్టి, లక్ష్యం అంతా మరింత పైస్థాయికి చేరడం గురించే ఉండాలి' అని షమీ వ్యాఖ్యానించాడు.



స్థాయి ఏదైనా ఒకటే...

గత గురువారమే తన 36వ పుట్టిన రోజు జరుపుకున్న షమీ... ఏ స్థాయిలోనైనా కష్టపడేందుకు తాను సిద్ధమని వెల్లడించాడు. 'క్రికెట్‌లో ఒక టీమ్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు సిద్ధమైన తర్వాత అది ఏ స్థాయి అనేది అనవసరం. బాగా ఆడాలనే కసి, పోరాడేతత్వం సహజంగానే వస్తాయి. మానసికంగా కూడా నేను అన్నింటికి సిద్ధంగా ఉన్నా. ఏ స్థాయిలో మ్యాచ్ ఆడే అవకాశం వచ్చినా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి జట్టు పట్ల నా బాధ్యత నెరవేరుస్తా' అని అతను చెప్పాడు. దులీప్ ట్రోఫీలో ఫైనల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు, అనుకూలంగా లేని పిచ్‌పై కూడా ప్రాథమిక అంశాలకు కట్టుబడి ఉండటం వల్లే రాణించగలిగానని షమీ పేర్కొన్నాడు. 'నేను కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉన్నా. బౌన్స్ తక్కువగా ఉండే ఇలాంటి పిచ్‌పై సాంప్రదాయ స్వింగ్ కూడా పెద్దగా ఫలితం ఇవ్వదు. కాబట్టి లైన్ అండ్ లెన్త్‌కు కట్టుబడి ఉండటంపైనే దృష్టి పెట్టా. అప్పుడు వికెట్లు తీసేందుకు అవకాశం కలిగింది. పరిస్థితులు అనుకూలంగా లేని చోటనే అసలైన సవాల్ ఎదురవుతుంది. ఎంతో శ్రమిస్తే గానీ వికెట్ దక్కదు. అలాంటి పక్కా వ్యూహంతోనే రషీద్ వికెట్ దక్కింది' అని ఈ పేసర్ తన వ్యూహాన్ని వివరించాడు.

భారత్, అఫ్గనిస్థాన్ తొలి టీ20 వాయిదా


మరో మూడు రోజుల్లో భారత్ , అఫ్గనిస్థాన్ మధ్య టీ20 సిరీస్ మొదలు కానుంది. షెడ్యూల్ ప్రకారం స్వదేశంలో సెప్టెంబర్ 13వ తేదీన మొదటి మ్యాచ్ జరగాలి. ఇప్పటికే సన్నాహకాల్లో మునిగిపోయిన ఇరుజట్ల ఆటగాళ్లకు షాకింగ్ న్యూస్ ఏంటంటే.. షెడ్యూల్ మారనుంది. భద్రతా కారణాలరీత్యా తొలి టీ20ని వాయిదా వేయాలని ఢిల్లీ, డిస్ట్రిక్ క్రికెట్ సంఘానికి ట్రాఫిక్ పోలీసులు లేఖ రాశారు. దాంతో.. మొదటి మ్యాచ్ నిర్వహణపై బీసీసీఐ, ఏసీబీ నిర్ణయం తీసుకోనున్నాయి.క్యాలెండర్‌లు ఎంచుకోండి

శ్రీలంక పర్యటనలో సిరీస్ విజయంతో జోరుమీదున్న టీమిండియా స్వదేశంలో అఫ్గనిస్థాన్‌ను ఢీకొట్టనుంది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13 నుంచి ఇరుజట్ల మధ్య టీ20 సిరీస్ షురూ కావాలి. కానీ, భద్రతా కారణాలరీత్యా షెడ్యూల్‌లో మార్పులు అనివార్యమనిపిస్తోంది. క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. దేశ రాజధానిలో సెప్టెంబర్ 12-13 తేదీల్లో బ్రిక్స్(దీ=×జూ) సమావేశాలు జరుగనున్నాయి. ఈ సమావేశాల రెండో రోజే తొలి టీ20 ఉంది. దాంతో, మ్యాచ్‌ను వాయిదా వేసుకోవాలని గురువారం ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు ఢిల్లీ క్రికెట్ సంఘానికి లేఖ రాశారు.



ఒకరోజు వాయిదా

భారత్, అఫ్గనిస్థాన్ మధ్య ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో తొలి టీ20 మ్యాచ్ జరగాలి. అయితే.. రాజధానిలో బ్రిక్స్ సదస్సు నిర్వహిస్తున్నందున బందోబస్తులో పోలీసులు బిజీగా ఉండనున్నారు. ఈ పరిస్థితుల్లో స్టేడియం వద్ద భద్రతా ఏర్పాట్లు చూసేందుకు సిబ్బంది కొరత ఉండనుంది. అందుకని మ్యాచ్‌ను ఒకరోజుకు వాయిదా వేయాలని ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు ఢిల్లీ, డిస్ట్రిక్ క్రికెట్ సంఘానికి లేఖ రాశారు. అయితే.. డీడీసీఏ మాత్రం.. అంతర్జాతీయ టీ20 కావున తమ పరిధిలో ఉండదని.. ఒకవేళ తేదీలో ఏదైనా మార్పులు చేస్తే తెలియజేస్తామని పోలీసులకు తెలిపింది. పోలీసుల అభ్యర్థన నేపథ్యంలో సెప్టెంబర్ 13, ఆదివారం జరగాల్సిన మ్యాచ్‌ను సెప్టెంబర్ 14, సోమవారం ఆడించే అవకాశముంది. అయితే.. బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌లుఫిట్‌నెస్ సాధించడంతో వైట్‌వాష్‌పై టీమిండియా దృష్టి సారించనుంది.



సేనాపతి మళ్లీ వచ్చేస్తున్నాడు!

కమల్ ఇండియన్ 3 మళ్లీ తెరపైకి!

కమల్‌హాసన్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ మూవీగా నిలిచింది భారతీయుడు. ఈ చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కింది ఇండియన్ 2 (×అఒఅ 2). శంకర్ డైరెక్షన్‌లో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ మూవీ 2024 జులై 12న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజైన ఇండియన్ 2 బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఢీలా పడిపోయింది. దీంతో ఈ ప్రాంచైజీలో రాబోతున్న ఇండియన్ 3పై ఇక అటకెక్కినట్టేనని వార్తలు వచ్చాయి. ఇండియన్ 2తోపాటు ఇండియన్ 3కు సంబంధించి మేజర్ పార్ట్ షూటింగ్ పూర్తిచేసినట్టు ఇప్పటికే శంకర్ టీం వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇండియన్ 3 థియేటర్‌లో విడుదల కాదని.. ఓటీటీలో మాత్రమే రిలీజ్ అవుతుందంటూ వార్తలు కూడా వచ్చాయి. ఇంతకీ శంకర్-కమల్ హాసన్ ప్రాజెక్టు ఇక లేనట్టేనా..? అని డైలామాలో పడిపోయిన అభిమానులు, మూవీ లవర్స్ కోసం ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. కొన్ని మైనర్ ప్యాచ్ వర్క్, కంప్యూటర్ గ్రాఫిక్స్ వర్క్ మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్టు ఇన్‌సైడ్ టాక్. చెన్నై సర్కిల్ కథనాల ప్రకారం మేకర్స్ త్వరలోనే పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలుపెట్టనున్నారట. కమల్ హాసన్ సేనాపతిగా మరోసారి సందడి చేయనుండగా.. శంకర్ తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ కాబోతున్నాడు. ఎప్పుడు రీస్టార్ట్ అవుతుందనే దానిపై అధికారిక అప్‌డేట్ లేనప్పటికీ మేకర్స్ మాత్రం వీలైనంత త్వరలో ఇండియన్ 3ను పూర్తి చేసి విడుదల చేయాలనిప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇదే నిజమైతే శంకర్ భారతీయుడు మేనియాను మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై ఆవిష్కరిస్తాడా..? అనేది చూడాలి. ఇండియన్ 2లో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్ధార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రల్లో నటించారు. మరి ఇండియన్ 3లో మరి కొత్త యాక్టర్లెవరైనా జాయిన్ అయ్యారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు.

మంచు మనోజ్ 'వడ్డీ కాసుల వాడా'లో వెంకటేశ్వర స్వామిగా జయం రవి

ప్రముఖ తమిళ నటుడు జయం రవి (రవి మోహన్) ఒక ఆసక్తికరమైన పాత్రలో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మంచు మనోజ్ హీరోగా దర్శకుడు తేజ్ ఉప్పలపాటి తెరకెక్కిస్తున్న 'వడ్డీ కాసుల వాడా' చిత్రంలో జయం రవి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి పాత్రను పోషించనున్నారు. గురువారం నాడు జయం రవి పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో సినీ అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. ఈ సందర్భంగా ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియాలో జయం రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక పోస్ట్ చేసింది. "ప్రతి ఒక్కరి హృదయంలో కొలువైన గోవిందుడి దివ్యమైన పాత్రలో మిమ్మల్ని మా 'వడ్డీ కాసుల వాడా' చిత్రంలోకి స్వాగతించడం ఆశీర్వాదంగా భావిస్తున్నాం. ఈ ప్రత్యేక ప్రయాణం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఓం నమో వెంకటేశాయ" అని పేర్కొంది. నిర్మాతల పోస్ట్‌పై జయం రవి స్పందిస్తూ, "ఇది నా పుట్టినరోజున లభించిన దైవాశీర్వాదం. సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి పాత్రను పోషించడం నా అదృష్టం. మనోజ్, అనిల్ సుంకర గారు, దర్శకుడు తేజ్ మరియు చిత్ర బృందానికి ధన్యవాదాలు. ఓం నమో నారాయణ" అని ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై నటుడు మంచు మనోజ్ కూడా స్పందించారు. "మా వెంకటేశ్వర స్వామిగా మీరు నటిస్తుండటం మాకు కూడా దక్కిన ఆశీర్వాదం సోదరా. మీకు జన్మదిన శుభాకాంక్షలు.





నాగచైతన్య 'వృషకర్మ' వచ్చేస్తోంది..

భారీ అంచనాల మధ్య రిలీజ్ డేట్ ఫిక్స్!

నాగ చైతన్య హీరోగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వృషకర్మ' విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మైథలాజికల్ థ్రిల్లర్‌ను 2026 డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఓ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. 'విరూపాక్ష' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తుండటం, సుకుమార్ రైటింగ్స్ భాగస్వామ్యంతో ఎస్‌విసిసి పతాకంపై ఈ చిత్రం నిర్మితమవుతుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పురాణ గాథల నేపథ్యంతో మిస్టరీ, థ్రిల్లర్ అంశాలను జోడించి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో నాగ చైతన్య మునుపెన్నడూ చూడని విభిన్నమైన, పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఆయనకు సంబంధించిన షూటింగ్ పార్ట్ కూడా పూర్తయింది. ఇందులో చైతూ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. బాలీవుడ్ నటుడు స్పర్శ్ శ్రీవాస్తవ ప్రతినాయకుడిగా నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన మేకోవర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. 'కాంతార', 'విరూపాక్ష' చిత్రాలతో సంచలనం సృష్టించిన అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, రాగుల్ డి హేరియన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనింగ్‌తో సినిమా విజువల్స్ అత్యద్భుతంగా ఉండబోతున్నాయని చిత్రబృందం ధీమా వ్యక్తం చేసింది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్, బిహైండ్-ది-సీన్స్ వీడియోలు సినిమాలోని ప్రత్యేకమైన ప్రపంచాన్ని, విజువల్ గ్రాండియర్‌ను పరిచయం చేశాయి. తాజాగా రిలీజ్ డేట్‌ను లాక్ చేయడంతో, దేశీయంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ భారీ స్థాయిలో ప్రమోషన్లు నిర్వహించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. విభిన్నమైన కథాంశంతో, భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక బృందంతో వస్తున్న 'వృషకర్మ' నాగ చైతన్య కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.



ఫాంటసీ హర్రర్ కామెడీగా 'నయా నవేలి'

ఆకట్టుకుంటున్న యామీ గౌతమ్ కొత్త సినిమా టీజర్!

బాలీవుడ్ నటి యామీ గౌతమ్ ధర్, ఆదినాథ్ కోఠారే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'నయా నవేలి' టీజర్ తాజాగా విడుదలైంది. హర్రర్, కామెడీ, మిస్టరీ అంశాల కలబోతగా ఫాంటసీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రానికి బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శక-నిర్మాత ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా కలర్ ఎల్లో ప్రొడక్షన్స్, అమెజాన్ ఎమ్‌జీఎం స్టూడియోస్ బ్యానర్లపై ఈ సినిమాను నిర్మిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.కొత్త సినిమాలు చూడండి మీరట్ నేపథ్యంలో సాగే ఓ విలక్షణ కుటుంబంలోకి అడుగుపెట్టే కొత్త కోడలు పాత్రలో యామీ గౌతమ్ నటిస్తున్నారు. ఆమె రాకతో ఆ ఇంట్లో చోటుచేసుకునే వింత సంఘటనలు, కొత్త కోడలు ఒక మంత్రగత్తె అయి ఉండొచ్చనే అనుమానాలు టీజర్‌లో ఆసక్తికరంగా చూపించారు. 'తను వెడ్స్ మను రిటర్న్స్' తరహా వినోదం, 'తుంబాడ్' మిస్టరీ కలగలిపిన సరికొత్త అనుభూతిని ఈ సినిమా ఇవ్వనుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

PRINTED AND PUBLISHED BY MUPPIRISETTY JAGADEESH, On behalf of CATERWEALTH MEDIA LLP, PRINTED at M/S. SREE SESHASAI ENTERPRISES, D.NO. NEW. 3-88, OLD. 3-22, GOSALA, CHANDRA THEATER ROAD, PENAMALURU-521151, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT CATERWEALTH MEDIA LLP, 3RD FLOOR, 59-12-9A, FIRST LINE, GAYATHRI NAGAR, VIJAYAWADA, NTR DISTRICT, ANDHRA PRADESH. EDITOR: MUPPIRISETTY JAGADEESH. RNI REGD NO. APTEL/2016/70247, Email I D : mahanagarap@gmail.com Phone : 9044417999